




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY









సంపుటి 10 | సంచిక 254 | కర్నూలు | బుధవారం అక్టోబర్ 15 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు బలం: ప్రధాని మోదీ



అమరావతి, అక్టోబరు14:(శ్రీచక్ర) డైనమిక్ సిటీ విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్‌ను లాంఛ్ చేయడంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. అన్ని కోణాల నుంచి వచ్చిన ఈ పెట్టుబడిలో గెగావాట్ - స్కేల్ డేటా సెంటర్‌ల రూపంలో మౌలిక సదుపాయాలు వికసిత్ భారత్‌కి దోహదం చేస్తాయని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ట్వీట్ చేశారు. సాంకేతికతను ప్రజలందరికీ అందుబాటులోకి తేవడంలో విశాఖపట్నంలోని గూగుల్ ఏఐ హబ్ చాలా శక్తివంతంగా పనిచేస్తోందని అభివర్ణించారు. గూగుల్ ముందడుగు అందరికీ ఏఐ అనే నినాదానికి ఊతం ఇస్తోందని ఉద్ఘాటించారు. భారత పౌరులకు కటిగ్ ఎడ్జి టూల్స్ అందించడంలో ఎంతో ఉపకరిస్తోందని వివరించారు. మన డిజిటల్ ఆర్థిక వ్యవస్థకి సహకరించడంతోపాటు సాంకేతికతలో ప్రపంచంలో భారత్‌ని బలంగానిలుపుతోందనిప్రధానమంత్రినరేంద్రమోదీ పేర్కొన్నారు. మరోవైపు.. ఏపీలోఏఐహబ్,డేటాసెంటర్ ఏర్పాటుపై అంతర్జాతీయంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో గూగుల్ అండ్ ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్ ట్వీట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడటం ఎంతో గొప్పగా ఉందని చెప్పుకొచ్చారు. మొట్టమొదటి గూగుల్ ఏఐ హబ్‌ని విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న సందర్భంగా తమ ప్రణాళికలు తెలియజేశానని పేర్కొన్నారు సుందర్ పిచాయ్.ఏఐ హబ్ ఈ రంగంలో ఒక ల్యాండ్ మార్క్ అభివృద్ధిగా మారుతోందని ఉద్ఘాటించారు. ఈ హబ్‌లో గెగావాట్ - స్కేల్ కంప్యూట్ కెపాసిటీ, నూతన వివరించారు. అతిపెద్ద విద్యుత్ ఆధారిత మౌలిక సదుపాయలు ఉండనున్నాయని తమ మెరుగైన సాంకేతికతను భారతీయ పెట్టుబడుదారు లకు, ప్రజలకు అందించే కార్యక్రమం ఇదని అభివర్ణించారు. దేశం మొత్తం ఏఐని మరింత వేగవంతం చేయడంలో.. మరిన్ని పరిశోధనలకు ఇది ఆస్కారం ఇస్తోందని గూగుల్ సీఈవో సుందర్ పిచ్చాయ్ పేర్కొన్నారు.




అమరావతి, అక్టోబరు14(శ్రీచక్ర) : నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. కోస్తాంధ్ర, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి సగటున 0.9కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని వెల్లడించారు. దీనితో పాటుగా నైరుతి బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న దక్షిణ తమిళనాడు తీరం మీదుగా మరో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని చెప్పుకొచ్చారు. వీటి ప్రభావంతో మంగళవారం(14-10-2025) ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. అల్లూరి, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పేర్కొన్నారు.అలాగే, బుధవారం (15-10-25) ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్లు, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు.

## ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్

**ఇప్పుడు విశాఖకు గూగుల్ డేటా సెంటర్**

**సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి**

**ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు**



న్యూఢిల్లీ,అక్టోబర్14(శ్రీచక్ర) :ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం. ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నాం. సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చాం. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం.విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించా. ఐటీతో చాలా కాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్‌టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం అని చంద్రబాబు అన్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ మద్దతుతో ఇది సాధ్యం అయ్యిందన్నారు. తాను చూసిన ప్రధాన మంత్రులలో మోదీ ప్రత్యేకమన్నారు. విజినరీ, ఆలోచన తీరు, నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ఎవరూ అందుకోలేరని కొనియాడారు. ప్రధాని సారథ్యంలో 2047 కంటే ముందుగానే భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారం అందించారన్నారు. విశాఖపట్నానికి గూగుల్ రావడంతో విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. గూగుల్ డాటా సెంటర్‌కు అన్ని విధాల ఏపీ ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అనేక మార్పులు వస్తాయని... పలు కంపెనీలు గూగుల్ బాటలో పయనించే అవకాశం ఉందన్నారు. నైతిక విలువలతో కూడిన ఏఐ టెక్నాలజీ అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలు అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందంజలో ఉందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను 2047నాటికి సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




**71 మంది అభ్యర్థులతో బీజేపీ తొలి జాబితా విడుదల**




పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేడి ఊపందుకుంటోంది. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల జాబితాలను విడుదల చేస్తున్నాయి. భారతీయ జనాతా పార్టీ (ఃఏఖ) 71 మంది అభ్యర్థులతో తొలి జాబితాను మంగళవారంనాడు ప్రకటించింది. ఈ జాబితాలో ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా పేర్లు చోటుచేసుకున్నాయి. ఎన్డీయే కూటమిలో భాగంగా 101 స్థానాల్లో బీజేపీ ఈసారి పోటీ చేస్తోంది.తారాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సామ్రాట్ చౌదరి పోటీ చేయనుండగా, లఖిసరాయ్ నుంచి విజయ్ సిన్హా పోటీ చేయనున్నారు. లఖిసరాయ్ నియోజకవర్గానికి నాలుగుసార్లు విజయ్ సిన్హా ప్రాతినిధ్యం వహించారు. 2005, 2010, 2015, 2020లో ఆయన వరుసగా గెలుస్తూ వచ్చారు.కాగా, టెక్కెట్లు దక్కిన ఇతర ప్రముఖుల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి రేణు దేవి (బెట్టియా), తారాకిషోర్ ప్రసాద్ (కతిహార్), మంగళ్ పాండే (సివన్), నితీష్ మిశ్రా (ఝూన్జార్పూర్), నీరజ్ కుమార్ సింగ్ బబ్లూ (చతర్పూర్), విజయ్ కుమార్ మండల్ (సిక్తి), సంజయ్ సరావుగి (దర్భంగా), రాణా రణ్‌ధీర్ సింగ్ (మధుబన్)స సునీల్ కుమార్ పింటు (సీతామర్హి), నితిన్ నబిన్ (బంకీపూర్), డాక్టర్ ప్రేమ్ కుమార్ (గయ టౌన్), సిద్దార్థ్ సౌరవ్ (బిక్రం) ఉన్నారు. రేణుదేవితో పాటు 8 మంది మహిళా అభ్యరులకు కూడా టిక్కెట్లు దక్కాయి. శ్రేయాసి సింగ్ (జముయి), అరుణా దేవి (వర్సాలిగంజ్), రామ నిషద్ (ఆరైయ), నిషా సింగ్ (ప్రాణ్‌పూర్), కవిత దేవి (కొర్హా), స్వీటీ సింగ్ (కృష్ణ గంజ్), దేవాంతి యాదవ్ (నర్పట్‌గంజ్), గాయత్రి దేవి (పరిహార్) ఈ జాబితాలో ఉన్నారు. బిహార్ అసెంబ్లీ స్పీకర్ నంద్ కిషోర్ యాదవ్‌కు ఈ సారి టిక్కెట్ దక్కలేదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పాటలీపుత్ర నియోజకవర్గం నుంచి ఓటమి చవిచూసిన కేంద్ర మాజీ మంత్రి రామ్ కృపాల్ యాదవ్‌కు దానాపూర్ నుంచి టిక్కెట్ దక్కింది.

## ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్వర్డ్ రీసెట్ చేయండి.. సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ , అక్టోబర్ 14(శ్రీచక్ర) : తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో మాజీ ఇంటలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్వర్డ్ రీసెట్ చేయాలని సుప్రీం ఆదేశించింది. అలాగే ప్రభాకర్ రావుకు అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ పొడిగించిన న్యాయస్థానం.. తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది.ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఈరోజు (మంగళవారం) సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీవీ నాగరత్నం, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా వాదనలు వినించారు. మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు కేసు దర్యాప్తుకు సహకరించడం లేదని.. ఆయనను కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు అప్పగించాలని కోర్టుకు తెలిపారు. కస్టోడియల్ ఇంటరాగేషన్ ద్వారానే నిజాలు బయటికి వస్తాయన్నారు. డిజిటల్ డివైసెస్‌లో డాటా ఫార్మా చేశారని.. ఐ ఫోన్, ఐ క్లౌడ్ పాస్వర్డ్ ఇవ్వడం లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం మారగానే హార్డ్ డిస్క్‌లో డేటా ధ్వంసం చేసినట్లు న్యాయవాదులు తెలియజేశారు. కొత్తగా 50 హార్డ్ డిస్కులు అక్కడ పెట్టారన్నారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, జడ్జిలు, బిల్డర్లు, వ్యాపారుల ఫోన్లో టాప్ చేశారని సుప్రీంలో వాదనలు వినిపించారు. నక్సలైట్ల పేరుతో ఈ కార్యక్రమాలన్నీ చేసినట్లు తెలిపారు. డేటా మొత్తం డిలీట్ చేసి డివైసెస్ తమకు ఇచ్చారని తెలంగాణ ప్రభుత్వం తరఫున న్యాయవాదులు వాదించారు.అలాగే.. మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు తరఫున న్యాయవాది శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. ప్రభాకర్ రావు డివైస్ రీసెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని.. ఆయనను 11సార్లు పిలిపించి 80 గంటల పాటు విచారణ జరిపినట్లు తెలిపారు. డేటాను ప్రభాకర్ డిలీట్ చేయలేదని ముఖ్యమంత్రి బాహటంగా కోర్టు... ఆదేశిస్తూ.. ప్రభాకర్ రావుకు అరెస్టు నుంచి మధ్యంతర రక్షణను పొడిగించింది.

## లిక్కర్ స్కాంలో సిట్ దూకుడు.. పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌లో సోదాలు

అమరావతి/హైదరాబాద్, అక్టోబర్ 14(శ్రీచక్ర) : మద్యం కుంభకోణం కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌లో ఏపీ సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌లో నలుగురు సిట్ అధికారుల బృందం తనిఖీలు చేపట్టింది. ఏపీ లిక్కర్ స్కాం డబ్బులు పీఎల్ఆర్ ప్రాజెక్టులోకి మళ్లించినట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయి. పీఎల్ఆర్ ప్రాజెక్టులోకి రూ.15 కోట్లు, డికాట్ లాజిస్టిక్స్ నుంచి రూ. 25 కోట్లు మళ్లించినట్టు సిట్ గుర్తించింది. దీంతో నిధుల మళ్లింపుపై పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌లో సిట్ బృందం ఆధారాలు సేకరిస్తోంది. అందుబాటులో ఉన్న సిబ్బంది నుంచి అధికారులు వివరాలను సేకరించే పనిలో ఉన్నారు.మరోవైపు మిథున్ రెడ్డి నివాసంతో పాటు పలు చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్, బెంగళూరులోని నివాసాలు, కార్యాలయాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు సిట్ అధికారులు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్, ప్రశాసన్ నగర్, యూసుఫ్ గూడ గాయత్రీహిల్స్‌లోని మిథున్ నివాసాల్లో సిట్ బృందం సోదాలు చేస్తోంది. అలాగే కొండాపూర్‌లోని కార్యాలయంలోనూ సిట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో కీలక పత్రాలను సీజ్ చేసినట్లు సమాచారం.

# సంపాదకీయం

## పాకిస్తాన్ 4 ముక్కలేనా...

అఫ్ఘానిస్థాన్ హెచ్చరికలు, గాజా వివాదం, బలూచిస్థాన్‌లో తిరుగుబాటు, ఆర్థికంగా కుదేలు కావడం వంటి వాటితో ప్రస్తుతం పాకిస్థాన్ తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. నలువైపులా సవాళ్లతో సతమతమవుతున్న పాక్ భవిష్యత్తుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అఫ్ఘానిస్థాన్ నుంచి వస్తున్న హెచ్చరికలు ఒక వైపు, మరోవైపు గాజా ఒప్పందానికి మద్దతు పలకడంపై సొంత దేశంలోనే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలు పాక్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పాక్‌లో వేర్పాటువాద ఉద్యమాలు పెరుగుతున్నాయా? అన్న సందేహాలు వస్తున్నాయి. ఈ పరిస్థితులకు తోడు, “పక్కలో బల్లెం”లా మారిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ రోజుకో దాడితో పాకిస్థాన్‌ను చావుదెబ్బ కొడుతోంది. బలూచిస్థాన్‌లో నిరంతరం కొనసాగుతున్న ఈ తిరుగుబాటు దేశ భద్రతకు పెను సవాలుగా మారింది. అంతేకాకుండా, పాకిస్థాన్ సొంత గడ్డపైనే అనేక ప్రాంతాలలో వేర్పాటువాద ఉద్యమాలు ఇబ్బడిముబ్బడిగా నడుస్తున్నాయి.కిస్తాన్ లోని పలు కీలక నగరాల్లో ప్రస్తుతం తీవ్ర హింస చెలరేగుతోంది. గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ఒఒఖ సంస్థ చేపట్టిన భారీ ర్యాలీ హింసాత్మకంగా మారింది. ఆందోళనకారులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ పోలీసుల పైకి రాళ్లు రువ్వారు. లాహోర్, ఇస్లామాబాద్, పెషావర్, క్వెట్టాతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా, ఇస్లామాబాద్‌లోని అమెరికా ఎంబసీని ముట్టడించేందుకు నిరసనకారులు ప్రయత్నించగా, పోలీసులు వారిని సమర్థవంతంగా అడ్డుకున్నారు. లాహోర్ నగరంలో పోలీసుల కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. అఫ్ఘానిస్తాన్ తూర్పు కునార్ ప్రావిన్స్‌లోని డ్యూరాండ్ లైన్ వెంబడి, పక్టియా, దక్షిణ హెల్మండ్ వెంబడి ఉన్న పాకిస్తాన్ సైనిక పోస్టులపై దాడులు జరిగాయని తాలిబాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపిందితాలిబాన్ దళాలు తేలిక నుంచి భారీ ఆయుధాలతో దాడి చేశాయని, ఇది ఇరుపక్షాల మధ్య తీవ్రమైన పోరాటానికి దారితీసిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.అఫ్ఘానిస్తాన్ నుంచి జరిగిన దాడులను పాకిస్తాన్ సైనిక వర్గాలు కూడా ధృవీకరించాయి. బలూచిస్థాన్ లోని అంగూర్ అడ్డా, బజౌర్, కుర్రం, దిర్, చిత్రల్, బారామ్ చాహ్ వంటి ప్రదేశాలపై ఎలాంటి కవ్వింపులు లేకపోయినా తాలిబాన్ దళాలు కాల్పులు జరిపాయని తెలిపాయి.సరిహద్దుకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న పాకిస్తాన్ లోని కుర్రం జిల్లాకు చెందిన ఒక పోలీసు అధికారి మాట్లాడుతూ, ఇరువైపులా భారీ ఆయుధాలతో కాల్పులు జరుగుతున్నాయని, ఇప్పటిదాకా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని చెప్పారు.పాక్‌కు బలూచ్ ఆర్మీ మరింత తలనొప్పులు తెస్తోంది. పాకిస్తాన్ చేతుల్లో నుంచి బలూచిస్తాన్ జారిపోతోంది. ఒఒం వరుస దాడులతో పాక్ ఆర్మీ బెంబేలెత్తిపోతోంది. గత కొన్ని రోజులుగా బలూచిస్తాన్‌లో నాన్‌స్టాప్ వార్ జరుగుతోంది. పాక్ సైన్యాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తరుముతోంది. బలూచిస్తాన్‌లో పలు చోట్ల పాక్ ఆర్మీపై ఒఒం దాడులు చేస్తోంది. పాక్ పోలీస్ స్టేషన్లను స్వాధీనం చేసుకుని, హైవేలను నిర్బంధించింది. పాకిస్తాన్ పోలీసులను ఖైదు చేసింది. పాక్ ఆర్మీ ఇన్‌ఫార్మర్లను ఒఒం ఫైటర్లు అదుపులోకి తీసుకుంటున్నారు. పాక్ బలగాలపై ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు. బాంబులతో పాక్ ఆర్మీ వాహనాలను పేల్చివేస్తున్నారు.కోటిన్నర జనాభా ఉన్న బెలూచిస్తాన్.. పాకిస్తాన్‌లోని అతిపెద్ద ప్రాంతం. బొగ్గు. బంగారం లాంటి ఖరీదైన ఖనిజ నిక్షేపాలతో పాటు సహజవాయు నిల్వలు అపారంగా ఉన్నా.. తమకు ప్రయోజనాలు దక్కడం లేదనేది స్థానికుల వాదన. పైగా.. పాకిస్తాన్ ప్రభుత్వం తమపై రాజకీయంగా కక్ష తీర్చుకుంటోందన్న ఆవేదన. వీళ్ల కడుపుమంట నుంచి పుట్టిందే బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. బీఎల్ఏ. పాకిస్తాన్ నుంచి విడదీసి బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్న డిమాండ్‌తో పాతికేళ్ల కింద ఏర్పాటైన వేర్పాటువాద సంస్థ. పాకిస్తాన్-ఇరాన్ మధ్య విభజించిన ఇరానియన్ జాతి సమూహం. బలూచ్-నివాస ప్రావిన్సులు కేంద్ర ప్రభుత్వాలకు నిరంతరం ఇబ్బందులకు కారణమవుతున్నాయి. సాయుధ స్వాతంత్ర్య ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.పుట్టింది ఆఫ్ఘన్ నగరం కాందహార్‌లో.. నలుగురితో మొదలై ఇప్పుడు 600 మంది సాయుధులతో మిలిటెంట్ ఆర్గనైజేషన్‌గా ఎదిగింది. మొదట్లో ఆఫ్ఘన్ నుంచే ఎటాకింగ్ షురూచేసేది. తర్వాత పాకిస్తాన్ లోపలికి జొరబడి బెలూచ్ నడిగడ్డ మీద నుంచే సవాల్ విసురుతోంది. ఇప్పుడు పాకిస్తాన్ మిలిటరీకి సమఉజ్జీగా మారి.. ఆ దేశ పాలకుల కంట్లో నలుసుగా మారింది. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల్లో అత్యంత కీలకమైంది బెలూచ్ తిరుగుబాటు బెడద. “పాకిస్తాన్ ఒక వికృతమైన భావజాలమున్న న్యూక్లియర్ కంట్రీ.. ఐసిస్ లాంటి గ్లోబల్ టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌కు పాలు పోసి పెంచుతోంది.. ఈ మొత్తం ప్రోగ్రామ్ ఐఎస్ఐ కనుసన్నల్లోనే డిజైనౌతోంది.. మేమైతే సైలెంట్‌గా చూస్తూ కూర్చునేవాళ్లం కాదు? 51 చోట్ల 71 సార్లు దాడులు చేశాం.. ఇప్పుడే సినిమా ఐపోలేదు..” అని పాకిస్తాన్ ఒరిజినల్ షేప్‌ను ప్రపంచానికి చాటి చెబుతోంది బెలూచ్ లిబరేషన్ ఆర్మీ.ఈ పరిణామాలన్నీ గమనిస్తుంటే, పాకిస్థాన్ త్వరలో అనేక ముక్కలుగా విడిపోనుందా అనే ప్రశ్నలు బలపడుతున్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరత, పెరుగుతున్న ఉగ్రవాదం, వేర్పాటువాద ఉద్యమాలు పాకిస్థాన్ సమగ్రతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఈ సవాళ్లను పాకిస్థాన్ ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుందో, భవిష్యత్తులో ఈ దేశం ఏ దిశగా పయనిస్తుందో?

# శ్రీసిటీని సందర్శించిన బెల్జియం కాన్సుల్ జనరల్ పారిశ్రామిక వసతుల పట్ల ప్రశంస



శ్రీసిటీ,అక్టోబర్ 14(శ్రీచక్ర):ఈ ప్రాంతంలో బెల్జియన్ పారిశ్రామిక ప్రయోజనాల చర్చల నిమిత్తం ముంబైలోని బెల్జియం కాన్సుల్ జనరల్ ఫ్రాంక్ గీర్కెన్స్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ఇక్కడ పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార అనుకూల వాతావరణం గురించి వివరించారు.పర్యటనలో భాగంగా ఆయన శ్రీసిటీ పరిసరాలను సందర్శించారు. శ్రీసిటీ వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కాన్సుల్ జనరల్, విదేశీ పెట్టుబడిదారులకు ఇది అత్యంత అనువైన ప్రదేశం అని వ్యాఖ్యానించారు. వెర్మీరిన్ సంస్థ అధునాతన వీల్‌చైర్లు తయారు చేయడం ద్వారా బెల్జియం పరిశ్రమలకు శ్రీసిటీలో పునాది వేసిందని ప్రశంసించారు.వెర్మీరిన్ సంస్థకు శ్రీసిటీ మద్దతును అభినందిస్తూ,మరిన్ని బెల్జియన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రపంచ స్థాయి పునరావాస పరికరాల తయారీ సంస్థ వెర్మీరిన్ పరిశ్రమ శ్రీసిటీలో ఏర్పాటు కావడం ఆనందంగాఉందన్న రవీంద్ర సన్నారెడ్డి,గ్లోబల్ భాగస్వామ్యాలను ప్రోత్సహించాలనే శ్రీసిటీ నిబద్ధతను కాన్సుల్ జనరల్ సందర్శన ప్రతిబింబిస్తుందని తెలిపారు.అనంతరం వెర్మీరెన్ కంపెనీని ఫ్రాంక్ గీర్కెన్స్ సందర్శించి, అక్కడ ఉత్పత్తులు, ఇతర పారిశ్రామిక కార్యకలాపాలను పరిశీలించారు. ఆయనతో పాటు బెల్జియంలోని ఫ్లాండర్స్ రీజియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషనర్ జయంత్ నడిగర్,వెర్మీరెన్ మేనేజింగ్ డైరెక్టర్ (శ్రీసిటీ ప్లాంట్) సయ్యద్ రియాజ్ ఖాద్రీ పాల్గొన్నారు.అంతర్జాతీయ భాగస్వామ్యాలు, కొత్త పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తూ భవిష్యత్తు దిశగా శ్రీసిటీ మరింత ముందడుగు వేస్తోందని చెప్పడానికి ఈ పర్యటన అద్దం పడుతోంది.

# పంచాయతీలో ఆదాయ వనరులు పెంపుదలపై శిక్షణ





కోట అక్టోబర్ 14 (శ్రీ చక్ర) : కోట మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామపంచాయతీల యందు సొంత ఆదాయ వనరుల అభివృద్ధి, సుస్థిరతపై మంగళవారం,బుధవారం రోజున శిక్షణా కార్యక్రమం సర్పంచులకు,పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించబడుతుందని స్థానిక ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీలు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేషించుకుని సొంత ఆదాయ వనరులు పెంచుకోవాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా స్థానిక ప్రభుత్వాలు తమ ఆదాయం పెంచుకోవడం వల్ల అభివృద్ధి సాధించుకోవాలని, పంచాయతీలు బలోపేతం కావాలని ,పంచాయతీరాజ్ చట్టం 1994 ఆక్ట్ ప్రకారం గ్రామపంచాయతీల పరిపాలన నిర్వహించుకోవాలని గ్రామపంచాయతీలు పారదర్శకంగా చట్టం ప్రకారము పరిపాలన సాగించినప్పుడు అభివృద్ధి, సంక్షేమము,సుస్థిరత తప్పక సాధించగలరని శిక్షణ కార్యక్రమంలో తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్,పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్ లు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తికి జీవిత బీమా అందించాల్సిన బాధ్యత ఎల్ఐసి అధికారులపై ఉంది

**ఎల్ఐసి కడప డివిజన్ సీనియర్ మేనేజర్ రవికుమార్**






ఎమ్మిగనూరు ,అక్టోబర్ ,14 ( శ్రీ చక్ర ):-ప్రతి వ్యక్తికి జీవిత బీమా అందించాల్సిన బాధ్యత ఎల్ఐసి ఏజెంట్ల పై ఉందని అది ప్రతి ఒక ఎల్ఐసి ఏజెంట్ బాధ్యతగా తీసుకొని ముందుకు పోవాలని ఎల్ఐసి కడప డివిజన్ సీనియర్ మేనేజర్ జీకే.ఆర్ .వి.రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం నందు ఎల్ఐసి ఏజెంట్ల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ పులి నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. మొదటగా ఎమ్మిగనూరు ఎల్ఐసి బ్రాంచ్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన పోటీల్లో అత్యధిక పాలసీలు, అత్యధిక ప్రీమియం చేసిన ఏజెంట్ల పేర్లతో కూడిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి లో పెట్టే ప్రతి పైసా సురక్షితమైనదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. లాంగ్ టైం పాలసీలు షార్ట్ టర్మ్ పాలసీలు షేర్ మార్కెట్ తో కూడిన పాలసీలు ఉన్నాయని వీటి అన్నిటిపై అవగాహనతో కూడి ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. కొత్తతరం ఉద్యోగులు షేర్ మార్కెట్ తో కూడిన పాలసీలో ఇష్టపడుతున్నారని వాటిని ప్రతి ఒక్కరి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అలాగే ఎల్ఐసి పాలసీలపై జీరో(0) జీఎస్టీ తో అందిస్తున్నామని దాన్ని విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. అలాగే 2001లో ఎల్ఐసి లోని జీవన్ శ్రీ పాలసీ మనం చెప్పిన మెచ్యూరిటీ అమౌంట్ కంటే ఎక్కువగా ఇస్తున్నామని, ప్రస్తుతం న్యూ జీవన్ శ్రీ పాలసీ అందుబాటులోకి వచ్చిందని సింగిల్ ప్రీమియం కు 8.5 బోనస్ అందిస్తున్నామని తెలిపారు.అదే పాలసీ న్యూ జీవన్ శ్రీ పాలసీ 9.5 నుండి 10% వరకు పాలసీదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.దీన్ని విరివిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎల్ఐసి కడప డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ పి శ్యాంసుందర్, మేనేజర్ సేల్స్ ఎం.రామకృష్ణ మాట్లాడుతూ ఎల్ఐసి లో కొత్తదనాన్ని ఏజెంట్లు అందుకోవాలని దాని ద్వారా మార్కెట్లో నిలదిక్కుకోగలరు అని అన్నారు. మనం ప్రజల్లోకి వెళ్లలేకపోతే ప్రైవేట్ కంపెనీలో ప్రజల డబ్బును తన్నుకుపోతాయని, దానిద్వారా ప్రజలు భవిష్యత్తులో నష్టపోతారన్నారు. కాబట్టి మనం నిత్యం ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏజెంట్లను ఘనంగా సన్మానించారు. సింగిల్ ప్రీమియంలో 80 లక్షలు తీసుకొచ్చి ప్రసాద్ స్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్ పత్తికొండ సాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్, కడప ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు పి తిమ్మారెడ్డి, డెవలప్మెంట్ ఆఫీసర్లు రాజేష్, మధుసూదన్ లియాఫీ1964( ఏజెంట్ల సంఘం) కడప డివిజన్ అధ్యక్షులు, జయభారత్ రెడ్డి, లియాఫీ జోనల్ డివిజనల్ బ్రాంచ్ నాయకులు రమేష్, ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, మరో ఏజెంట్ల సంఘం బ్లీస్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, రంగస్వామి, కృష్ణారెడ్డితదితరులు పాల్గొన్నారు.

## నేడు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరన్ను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ--రచ్చబండ కార్యక్రమం

కోట అక్టోబర్ 14 (శ్రీచక్ర) : మెడికల్ కాలేజీల ప్రవేటికరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమను విజయవంతం చేయాలనీ వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 4 గంటలకు జరుగుమల్లి లో ప్రారంభ మవుతుందని సాయంత్రం 5 గంటలకు కొత్తపాలెంలో నిర్వహించబడుతుం దన్నారు. ఈ కార్యక్రమానికి కోట మండల వైఎస్సార్సీపీ నాయకులు,కార్య కర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల గూడలిలో జరగవలసిన రచ్చబండ కార్యక్రమం వాయిదా వేయడమైన దని



,తదుపరి తేదీని తెలియజేస్తాం త్వరలో ప్రకటిస్తామని కోట మండల వైసీపీ కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి తెలియజేశారు.

# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పటిష్టంగా చేయండి

**ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్**






కర్నూలు, అక్టోబర్ 14 (శ్రీచక్ర): ఈ నెల 16 వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు సూచించారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాన మంత్రి వర్యుల ఏర్పాట్ల పై ఐఏఎస్, ఐపీఎస్, రాష్ట్రస్థాయి అధికారులతో ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ హెలిప్యాడ్ పనులు బాగా చేశారని, ట్రైల్ ల్యాండింగ్ పనులు కూడా సక్సెస్ఫుల్ గా జరిగాయన్నారు.. హెలిప్యాడ్ విషయంలో అత్యంత జాగ్రత్తతో విధులు నిర్వహించాలని ఎస్పీజీ వారితో కో ఆర్డినేట్ చేసుకొని ఉండాలని సంబంధిత హెలిప్యాడ్ ఇంచార్జ్ అధికారులను ఆదేశించారు.. వివిఐపి రూట్ లో వచ్చే రాష్ట్ర, కేంద్ర మంత్రులకు ప్రొటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు. సభ ప్రాంగణంలో ప్రతి గ్యాలరీ వద్ద నీటిని అందించేందుకు మనుషులను ఏర్పాటు చేసుకోవడంతో పాటు, శానిటేషన్, మెడికల్ టీం లను కూడా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ గ్యాలరీ అధికారులను ఆదేశించారు.. వివిఐపి ఎంట్రీ కి సంబంధించిన గ్యాంగ్ వే సిద్ధం చేసుకోవాలన్నారు. వివిఐపి కి సంబంధించిన పార్కింగ్ గురించి తెలిసే విధంగా సమీప నేషనల్ హైవే లో 1 కిలోమీటర్ నుండి సైన్ బోర్డు లు ఎక్కువగా పెట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. పార్కింగ్ ప్రదేశాల వద్ద ర్యాంప్ లు ఏ విధంగా ఉన్నాయనే విషయాలను వెరిఫై చేసుకునే విధంగా ట్రైల్ రన్ చేయించాలన్నారు.. అత్యవసర సేవలకు సంబంధించిన నీరు, ఆహార వాహనాలను ఎక్కడ కూడా స్టాప్ చేయకూడదని పోలీసు అధికారులకు సూచించారు... అదే విధంగా సర్వీస్ వాహనాలకు సంబంధించిన వాటికి పెద్దగా బ్యానర్ లు వేసుకోవాలన్నారు... ప్రతి పార్కింగ్ ప్రదేశం వద్ద అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని, అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాల్లో కూడా అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలన్నారు.. ఐఏఎస్ అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులు అందరికి వాకీ టాకీ లను అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు...జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకి ఏర్పాటు చేస్తున్న వసతి, భోజన సదుపాయాల గురించి వివరించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సెక్యూరిటీ పరంగా తీసుకుంటున్న జాగ్రత్తల గురించి వివరించారు ..సమావేశంలో డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్, ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, ఐఏఎస్ అధికారులు విజయ సునీత, శౌర్యమాన్ పటేల్,దినేష్, ఐపిఎస్ అధికారులు ఫకీరప్ప, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అభిషేక్ కుమార్,మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సచిన్, తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర స్థాయి పుట్బాల్ పోటీలకు హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



మంత్రాలయం , అక్టోబర్ 14,(శ్రీచక్ర) : రాష్ట్ర స్థాయి పుట్బాల్ పోటిలకు మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విఠోభరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 తేదిన కర్నూలు ఫర్మెన్ బాయ్స్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన అండర్ 14 పోటీల్లో నందిని, శాంతి ,ఖాజ ,అండర్ 17 రాధమ్మ , శైలజ , రామనాయుడు ,రాజశేఖర్ బాలబాలికల స్కూల్ గేమ్స్ పోటీల్లో జిల్లా స్థాయి లో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందన్నారు. విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ,బసవరాజు , వీరేష్ రావు ,రవీంద్ర ,హరి , ధనుంజయ ,లక్ష్మిదేవి యశోద లు అభినందించారు. నవంబర్ నెలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటిలకు విద్యార్థిని , విద్యార్థులు పాల్గొనడం జరుగుతుందన్నారు.

## శ్రీ మఠం అన్నదానానికి రూ. లక్ష విరాళం



మంత్రాలయం , అక్టోబర్ 14, (శ్రీచక్ర) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో అన్నదానానికి రాజమండ్రి ప్రాంతానికి చెందిన జనార్దన్ రెడ్డి దంపతులు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు మఠం మేనేజర్ వెంకటేష్ జోషి మంగళవారం తెలిపారు వీరికి పీఠాధిపతులు ఫల ,మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించినట్లు ఆయన తెలిపారు.

# సర్వజీవ హిత భావమే హిందుత్వం

### ఉప్పలపాడులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే




ఓర్వకల్లు, అక్టోబర్ 14 (శ్రీచక్ర): సృష్టిలోని సమస్తమైన జీవరాశియొక్క హితాన్ని కోరేది హిందుత్వం మాత్రమేనని, హిందుత్వమంటే మహోన్నతమైన జీవన విధానమని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం, ఉప్పలపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణంపై చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు, ఎ. నాగన్న, ఆలయకమిటీ అధ్యక్షులు అయ్యస్వామి, అయ్యన్న, లలితమ్మ, భజనమండలి అధ్యక్షులు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలపై భారాన్ని తగ్గించే విధంగా జీఎస్టీ సంస్కరణలు

### బీజేపీ మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



కర్నూలు, అక్టోబర్ 14 (శ్రీచక్ర): దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 16న కర్నూలులో పర్యటిస్తున్నారని బీజేపీ మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ తెలిపారు. మంగళవారం కర్నూలులో ఆయన మిడియాతో మాట్లాడారు. మోదీ ఆయన చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తుంది..వన్ కంట్రీ వన్ టాక్స్ అనే పద్ధతిలో రాష్ట్రాలతో మాట్లాడి వారికి ఇవ్వాల్సిన రాయితీలు ఇచ్చి జీఎస్టీ సంస్కరణలు తెచ్చారు..ప్రజలపై భారాన్ని తగ్గించే విధంగా జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చారు.. మోడీ రాజకీయ నైపుణ్యంతో రష్యా నుంచి తక్కువ ధరకు చమురు తెచ్చారు...ఇతర మార్గాల్లో దేశానికి కావాల్సిన వాటిని తెచ్చి టాక్స్ తగ్గించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి టీజీ భరత్ తరచూ కేంద్రాన్ని కలిసి రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు,పెట్టుబడుట్లు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు..ఆర్థిక ఇబ్బందులు ఉన్న రాష్ట్రానికి బీజేపీ అండగా ఉంటుంది.. రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి.. బీజేపీ సహకారంతో ఎక్కువ శాతం బడ్జెట్ కేటాయించారు..ఆర్థిక వనరులు రాష్ట్రానికి ఎంతో ముఖ్యం.. 40సంవత్సరం క్రితం ఏర్పాటు చేసిన పరిశ్రమలు కనుమరుగు అయ్యాయి. మళ్ళీ ఈ ప్రభుత్వంలో పరిశ్రమల స్థాపన జరుగుతున్నాయి. కర్నూలు,నంద్యాల జిల్లాలో పరిశ్రమ నిర్మాణం జరుగుతుంది. చరిత్రలో కనివిని ఎరుగని స్థాయిలో హైవే నిర్మాణం జరిగియా.. ప్రజల సహకారంతో మోడీ సభ జయప్రదం చేయండి..రాయలసీమ హక్కుల ఐక్య వేదిక రాజధాని కర్నూలులో పెట్టాలని అడిగాము..కర్నూలులో హై కోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు..ఈ ప్రాంత హై కోర్టు, హై కోర్టు బెంచ్ ఏర్పాటు ప్రతిపదానే లేదని గత ప్రభుత్వం సుప్రీమ్ కోర్టులో చెప్పింది..ప్రభుత్వం స్థిరపడ్డాక ఇక్కడ సమ్మర్ క్యాపిటల్ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తాం..కర్నూలులో సమ్మర్ క్యాపిటల్ వింటర్ క్యాపిటల్ ఏర్పాటుకు ఖచ్చితంగా ప్రయత్నం చేస్తాం..మన ప్రాంతంలో అన్ని వనరులు ఉన్నాయి. బీజేపీ రాయలసీమ డిక్లరేషన్ ఇచ్చింది..ఒక్కొక్కటిగా రాయలసీమ డిక్లరేషన్ లో ఉన్న వాటిని సాధిస్తున్నాం. మనం వచ్చింది తీసుకోవాలి.. హై కోర్టు బెంచ్ ఖచ్చితంగా ఏర్పాటు చేస్తారు.

# బేడ బుడగ జంగం రిజర్వేషన్ సమస్య ప్రధానమంత్రి దృష్టికీ తీసుకెళ్లుతా

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



కర్నూలు, అక్టోబర్ 14 (శ్రీచక్ర): బేడ బుడగ జంగం కమ్యూనిటీకి మళ్లీ (ఎస్సీ) హోదా కల్పించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపడం జరిగిందని, తాను కూడా పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం దృష్టికీ రెండు సార్లు తీసుకెళ్ళానని, మన నంద్యాల జిల్లా పర్యటనకు వస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దృష్టికి కూడా బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ సమస్య తీసుకెళ్లుతానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం శ్రీనివాసనగర్ లోని బుడగ జంగం కాలనిలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పర్యటించి ప్రధాన మంత్రి సభకు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంచార జాతిగా, బిక్షాటనచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని, ఎంతో మంది ఉన్నత చదువులు కూడా చదివారనీ, ఎస్ సి రిజర్వేషన్ ఉండి ఉంటే ప్రభుత్వం ఉద్యోగం సాధించేవారని, చదువుల్లో 98 శాతం మార్కులు వచ్చిన బేడబుడగ జంగం విద్యార్థులు రిజర్వేషన్ లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీకు ఎస్ సి రిజర్వేషన్ కల్పించి న్యాయం చేస్తుందన్న నమ్మకం నాకు ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఒక పురోగతిశీలమైన చర్యగా జె.సి. శర్మ (ఐ.ఏ.ఎస్ రిటైర్డ్) నేతృత్వంలో ఒక ఏకగుణ కమిషన్‌ను ఏర్పాటు చేసిందనీ, కమిషన్ సమగ్రంగా అధ్యయనం చేసి బేడా బుడగ జంగం సామాజిక, ఆర్థిక, విద్యా నేపథ్యాలను పరిగణనలోకి తీసుకుని, ఈ సామాజిక వర్గాన్ని తిరిగి చేర్చాలని సిఫార్సు చేసిందనీ ఆమె అన్నారు. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర మంత్రివర్గం, శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, బేడా బుడగ జంగం కులాన్ని ూఅ జాబితాలో చేర్చాలని కేంద్రానికి సిఫారసు చేసిందని, ఈ ఫైల్ ×రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జీఐ), న్యూ ఢిల్లీ కార్యాలయంలో పెండింగ్‌లో ఉందని, ఆర్జీఐ కార్యాలయంతో దౌత్యంగా చర్చించి, ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎలాంటి అనవసర ఆలస్యం లేకుండా, వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లయితే, బెద బుడగ జంగం సామాజిక వర్గానికి నిజమైన న్యాయం జరుగుతుందనీ, ఇతర జాతులకు లభిస్తున్న రక్షణలు, హక్కులు, ప్రయోజనాలు బేడ బుడగ జంగం కులానికి కూడా అందుబాటులోకి వస్తాయన్న ఆశాభావం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం సంఘం రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు 16వ తేదీన కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో జీఎస్టీ సభ ఏర్పాట్లపై ఎమ్మెల్యే బీవీ సమీక్ష,



ఎమ్మిగనూరు, అక్టోబర్, 14 ( శ్రీ చక్ర ):-ఎమ్మిగనూరు ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నియోజకవర్గ టీడీపీ నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పరిశీలకుడిగా విచ్చేసిన టిడిపి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈనెల 16న కర్నూలు జిల్లాలో ప్రధాని జీఎస్టీ సభకు జన సమీకరణను తరలించడానికి,బస్సులు తదితర అంశాలపై ఇరువురి నేతలు చర్చించారు. ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండిమూడు మండలాల నుండి భారీగా అధికసంఖ్యలోకార్యకర్తలను తరలించడానికి అవసరమైన బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేసే విధంగా ఇరువురి నేతలు చర్చించారు. ప్రధానమంత్రి మోడీ పర్యటన సభకు వచ్చినకార్యకర్తలకుఅవసరమైనభోజనఏర్పాట్లను కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ టిడిపి కార్యకర్తలు, మూడు టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


# మత్స్యకారులను మోసం చేస్తున్న ప్రభుత్వం

### మెరైన్ అవుట్ పాల్ టెండర్లు నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ –సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,ఎం.అప్పలరాజు

నక్కపల్లి,అక్టోబర్ 14(శ్రీ చక్ర): బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని గత 31 రోజులు గా మత్స్యకారులు ఆందోళన చేస్తున్నారు , పనులు ఆపించాలని రాష్ట్ర హోం మంత్రిని, అనకాపల్లి జిల్లా కలెక్టర్ ని కోరగా పనులు ఆపిస్తామని ఒక చెపుతూనే, రెండో వైపు ఇక్కడ ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్స్ పార్క్ లో ఏర్పాటు చేసే కంపెనీలలో వాడే 5.27 మిలియన్ డాలర్లు వ్యర్థ రసాయన జలాలను( మెరైన్ అవుట్ పాల్ )సముద్రంలోకి వదలడానికి అక్టోబర్ 27 వతేదీన ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ టెండర్లు పిలవడానికి నోటిఫికేషన్ జారీ చేయడం ఎంత వరకు సమంజసమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు.సీ ఆర్ జెడ్, కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ అనుమతులు లేకుండా ఏవిధంగా టెండర్లు పిలుస్తారు.గత ముప్పై ఒక రోజులు గా మత్స్యకారులు వేట లేకుండా, పనులు కు వెళ్ళకుండా ఆందోళన చేస్తున్న మత్స్యకారుల యొక్క మనోభావాలు, అభిప్రాయాలు ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా ఈ విధంగా టెండర్లు పిలవడం అత్యంత మోసపూరితం, మత్స్యకారులను మోసగించడమే అవుతుంది వెంటనే మెరైన్ అవుట్ పాల్ టెండర్లు నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.



## ప్రధానమంత్రి సభాస్థలిని పరిశీలించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



కర్నూలు, అక్టోబర్ 14 (శ్రీచక్ర): ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనలో భాగంగా నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోనీ రాగమయూరి వెంచర్ లో జరిగే బహిరంగ సభా స్థలం, వేదికను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనం అనంతరం నన్నూరు వద్ద జరిగే భారీ బహిరంగ సభలో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రసంగించనున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సభా వేదిక, బయట వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్, తదితర వాటిని ఎంపీ శబరి పరిశీలించి అక్కడే ఉన్న అధికారులతో ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు

## రిటైర్డ్ ఉపాధ్యారాలు నేత్రదానం

కర్నూలు, అక్టోబర్ 14 (శ్రీచక్ర): కర్నూల్ నగరంలోని లక్ష్మీనగర్ కు చెందిన రిటైర్డ్ టీచర్ రూపనగుడి నీలవేణి (76) ఆరోగ్య సమస్యతో మంగళవారం మృతి చెందారు. మానవతా సభ్యులు కుటుంబ సభ్యులను నేత్ర దానం గురించి అవగాహన కలిగించగా సమ్మతించిన కుటుంబ సభ్యులు రెడ్ క్రాస్ సంస్థకు నేత్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా మహిళా విభాగం కన్వీనర్ యాని ప్రతాప్,మాజీ అధ్యక్షులు అపర్ణ శోభన్ బాబు లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గతంలో వీరు సి.క్యాంప్ నందలి గర్ల్స్ హైస్కూల్లో టీచరుగా పనిచేయడం జరిగింది.



# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి. సీఐటీయూ





అచ్చుతాపురం, అక్టోబర్ 14(శ్రీ చక్ర):విద్యుత్ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు అచ్చుతాపురం, కొండకర్ల సబ్ స్టేషన్ వద్ద కార్మికులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము మండల కన్వీనర్ ? సోమనాయుడు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే అక్టోబర్ 14న వర్క్ టూ రూల్ మరియు 15 నుండి జరిగే సమ్మెలో విద్యుత్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్. వీనేట్, మీటర్ రీడర్స్, నాన్ రెగ్యులర్ ఉద్యోగులందరూ పాల్గొనాలని యుఇసిడబ్ల్యుయు(హెచ్-176, సిఐటియు) పిలుపునిచ్చిందికాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనంచేసి రెగ్యులర్ చేయటం, జెఎల్ఎం గ్రేడ్-2లు, పీస్ రేట్ వర్కర్లు, స్టోర్ హమాలీస్ మరియు రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలపై యాజమాన్యంతో అనేకసార్లు చర్చలు, విజ్ఞాపన పత్రాలు, ధర్నాలు నిర్వహించాము. కానీ యాజమాన్యం, ప్రభుత్వం నుంచి ఏమాత్రం స్పందనలేదనిఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ప్రధానంగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సంస్థలో విలీనంచేసి రెగ్యులరైజ్ చేయాలని, గ్రేడ్-2 జెఎల్ఎం లకు ఎపిఎస్ఇబి సర్వీస్?ల్స్ వర్తింపచేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు పెండింగ్ డిఎలు వెంటనే విడుదల చేయాలని, వయోపరిమితి వయస్సు పెంచాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పీస్ట్ వర్కర్లకు ఉద్యోగభద్రత కనీస వేతనం చెల్లించాలని, కాంట్రాక్టు వర్కర్లకు 10 లక్షల గ్రాట్యూటీ, కోటి రూపాయల ఇన్సూరెన్స్, పాత పీఆర్సి ఎరియర్స్, జెఇ, జె., కన్వర్షన్స్ వేతనాలలో వ్యత్యాసం నివారించాలని, వన్ ఇండస్ట్రీ. వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ పాటించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని అక్టోబర్ 15 నుండి విద్యుత్ సంస్థలో జరగబోయే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతున్నాము. విద్యుత్ కార్మికులు మోహన్ ,సూర్య తదితరులు పాల్గొన్నారు.

## సిజెఐ గవాయ్ పై దాడికి నిరసన సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన







పరవాడ, అక్టోబర్ 14(శ్రీ చక్ర):పరవాడ భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బీఆర్ గవాయ్ పై మతోన్మాద న్యాయవాది రాకేష్ కిషోర్ దాడికి నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో లంకెలపాలెం జంక్షన్లో మంగళవారం నిరసన కార్యక్రమం చేశారు. ఈ నిరసన ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం లో ఉన్న చీఫ్ జస్టిస్ గవాయ్ పై మతోన్మాదుల దాడి అత్యంత హేయమైనదని ఈ ఘటనకు పాల్పడ్డ ఉన్మాదిని దేశద్రోహిగా పరిగణించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం దాడి చేస్తూ పబ్బం గడుపుతోందని, మతోన్మాదుల ప్రభావంతోనే రాకేష్ లాంటి వాళ్లు పెట్రేగిపోతున్నారని, దళితులు, గిరిజనులు మైనార్టీలపై ప్రత్యక్షంగా పరోక్షంగా దాడి చేయడంతో పాటు వారి హక్కులను కూడా హరిస్తోందని అన్నారు. దేశాన్ని సనాతనధర్మం పేరుతో మతోన్మాదులు నాశనం చేస్తున్నారని, ఈ దుర్మార్గాలని ఎదిరిస్తున్న వాళ్లపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇది రాజ్యాంగంపై దాడిగానే పరిగణిస్తున్నామని, మతోన్మాదులకు అత్యున్నత స్థానాల్లో ఉన్న వారన్న, రాజ్యాంగం పైన నమ్మకం లేదని అందుకే రాజ్యాంగాన్ని మారుస్తామని అనేకమార్లు ప్రకటించారని దాంట్లో భాగంగానే సిజెఐపై దాడి జరిగిందని అన్నారు. మతోన్మాదులకు గట్టిగా బుద్ధి చెప్పాలని గని శెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే వెంకట్రావు, పెంటారావు, రమణ, సత్తిబాబు, సూరిబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికర్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు



అచ్చుతాపురం, అక్టోబర్ 14(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం ఎస్ టి బి ఎల్ లో గల ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం కేంద్రప్రభుత్వ ప్రధానమంత్రి అవాస్ యోజన అర్బన్ 2.0 లో భాగంగా అగ్నికర్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పి ఏం ఏ వె అగ్నికర్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ సుందరపు పి ఏం ఏ వె -యు కింద ఇప్పటికే మంజూరు చేయబడిన ఇళ్లను త్వరగా పూర్తి చేయడం. పి ఏం ఏ వె -యు కింద ఇప్పటికే పూర్తయిన ఇళ్లకు పీఎం సూర్య ఘర్, ముఫ్త్ బిజిలి యోజన ప్రయోజనాలను అందించడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం. కొత్తగా పూర్తయిన ఇళ్ల "గృహ ప్రవేశం" (గృహప్రవేశ వేడుక)ను సులభతరం చేయడానికి.,పి ఏం ఏ వె -యు 2.0 కి అర్హత కలిగి ఉండి ఇంకా ప్రయోజనాలను పొందని సమాజంలోని బలహీన వర్గాలను చేరుకోవడానికి ఈ పథకం సూచించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో చిరంజీవి

మార్కాపురం అక్టోబర్ 14 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలోని బాబుజి కాలనీ లోని తొమ్మిదో సచివాలయాన్ని ఎమ్మార్వో చిరంజీవి ఆకస్మికంగా తనిఖీ చేసి, వార్డ్ సచివాలయం సిబ్బంది యొక్క బయోమెట్రిక్ హాజరును పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలతో పాటు స్మార్ట్ కార్డ్ పంపిణీలో ఆలస్యం జరగకుండా చూసు కోవాలని సచివాలయం సిబ్బందికి ఆదేశం చారు.



# విద్యార్థుల భద్రత కోసం ప్రత్యేక తనిఖీలు

### పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన ఆటోలపై చర్యలు : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా






అనకాపల్లి,అక్టోబర్ 14(శ్రీ చక్ర ):జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాలు మరియు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రావణి పర్యవేక్షణలో, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో అక్టోబర్ 13న అనకాపల్లి శారదా బ్రిడ్జ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో రెండు ఆటోలు పరిమితికి మించి స్కూల్ విద్యార్థులను ఎక్కించుకొని వస్తుండగా ఆపి పరిశీలించగా ఒక ఆటోలో 11 మంది విద్యార్థులు, రెండో ఆటోలో 13 మంది విద్యార్థులు ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా పోలీసులు బి ఎన్ ఎస్ సెక్షన్ 125 ప్రకారం రెండు ఆటోలపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా, జిల్లా ఎస్పీ గారి సూచనల మేరకు సంబంధిత ఆటో డ్రైవర్ల లైసెన్సులను రద్దు చేయుటకు (కాన్సలేషన్) అనకాపల్లి ఆర్టీఓ కార్యాలయానికి పంపడమైనది. విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి నిర్లక్ష్యాలకు భవిష్యత్తులో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ హెచ్చరించారు.

## కార్మిక నేత అమీరుల్లా ఖాన్ కు ఘన నివాళి. అర్పించిన పలువురు ప్రజా ప్రతినిధి




మార్కాపురం అక్టోబర్ 14 శ్రీ చక్రమార్కాపురం. గతంలో మున్సిపల్ కౌన్సిలర్ గా, ప్రస్తుతం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులుగా, మోటార్ వర్కర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) అధ్యక్షులుగా తుది శ్వాస వరకు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి పఠాన్ అమీరుల్లాఖాన్ అని టీడీపీ రాష్ట్ర పరిశీల కులు శాసనాల వీరబ్రహ్మం ఆయన సేవలను కొనియాడారు. స్వర్గీయ అమీరుల్లా ఖాన్ సంతాప సభ ఏఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్ లో జిల్లా కార్యదర్శి ఎస్ కె. కాసిం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనాల మాట్లాడుతూ అమీరుల్లా ఖాన్ తన రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతి మరక లేకుండా ప్రజల మధ్యన జీవించారని అన్నారు. మోటార్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అందే నాసరయ్య మాట్లాడుతూ అమీరుల్లా ఖాన్ నిరంతరం కార్మిక పక్ష పాతీగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగించారని అన్నారు. సంతాప సభకు అధ్యక్షత వహించిన ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్ కె. కాసిం మాట్లాడుతూ కార్మిక నేత అమీరుల్లా ఖాన్ లేని లోటు పూడ్చలేనిదని, అయినప్పటికీ కోసం కృషి చేయాలనికార్మికు లకుపిలుపునిచ్చారు. సంతాప సభ ప్రారంభానికి ముందు టీడీపీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, ఏఐటియుసి నాయకులు అందె నాసరయ్య, రైల్వే డి ఆర్ సి సి మెంబర్ గాయం నారాయణ రెడ్డి, ప్యా సింజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ కె జీ నరసింహం మరియు నాయకులు అమీరుల్లా ఖాన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అమీరుల్లా ఖాన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ కర్నూలు పర్యటనను విజయవంతం చేయండి

### బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపు

మార్కాపురం అక్టోబర్ 14 శ్రీ చక్రమార్కాపురం ఈ నెల 16 న కర్నూలు లో జరుగు ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలనిబిజెపిరాష్ట్రనాయకులుడాక్టర్ఏలూరిరామచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ జీఎస్టీ స్లాబ్‌లలో ఇటీవల చేసిన భారీ తగ్గింపు, వ్యాపార సౌలభ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు తెలిపారు. ప్రధాని పర్యటన పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ రాక కోసం ప్రజలు వెయ్యి కళ్లతోఎదురుచూస్తున్నారని తెలిపారు.. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబంలో ముందుగానే దీపావళి పర్వదినం వచ్చినట్లు ఉందన్నారు. మోదీ నాయకత్వంలో భారత ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతుందని, అందుకు ఉదాహరణ అంతర్జాతీయంగా మన దేశ ఆర్థిక వ్యవస్థ 4 వ స్థానానికి చేరుకోవడమేనని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని, అందులో భాగంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాలపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు, రైల్వే విస్తరణ, ఎయిర్‌పోర్టుల అభివృద్ధి, నేషనల్ హైవేలు నిర్మాణం వంటి కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు వేగంగాముందుకుసాగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి విషయంలో కేంద్రం ఎల్లప్పుడూ సానుకూలంగా వ్యవహరించడం శుభ పరిణామమని అన్నారు. అంతర్జాతీయంగా మోదీ జరుపుతున్న ప్రతి పర్యటన దేశ ప్రజలకు కొత్త ఆశలు,ఆకాంక్షలు నింపుతుందని అన్నారు. ఈసారి కర్నూలు పర్యటనతో ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని అభివృద్ధికి సంబంధించిన పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు మెండుగా లభించనున్నట్లు ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. మోదీ దూరదృష్టి, పారదర్శక పాలన, దేశం పట్ల ఉన్న నిబద్ధత వల్ల భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తోందని అన్నారు. కర్నూలు జిల్లా ప్రజలు ప్రధాని మోదీని ప్రత్యక్షంగా చూసేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.



## సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న డాక్టర్ షేక్ మహబూబ్ వలి18 డాక్టరేట్ అవార్డులు పొందిన జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహబూబ్ వలి



మార్కాపురం అక్టోబర్ 14 శ్రీ చక్రమార్కాపురం కర్ణాటక బెంగళూరు నగరంలో రవీంద్ర కళాక్షేత్రం లో జరిగినటువంటి గ్లోబల్ ఎంటరర్ ప్రైస్ నేషనల్ ఎచీవర్ అవార్డ్స్ 2025 సంవత్సర బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి. భారతీయ సైన్యంలో ఉత్తమ సేవలు అందించినందుకు మరియు సామాజిక సేవ రంగంలో చేస్తున్నటువంటి వివిధ సేవలకు గమనించి గ్లోబల్ ఎంటర్ప్రై స్ వారు డాక్టర్ షేక్ మహబూబ్ వలి ని ఈ అవార్డును దక్షిణ భారతదేశ యాక్టర్ మరియు కొరియోగ్రఫీ దానియ, కర్ణాటక హాస్యనటుడు మైసూర్ రమణ మరియు కర్ణాటక కొరియోగ్రఫీ డాక్టర్ భార్గవ ఈ అవార్డునుప్రధానం చేశారు. ఈ అవార్డుతో డాక్టర్ షేక్ మహబూబ్ వలి అందుకున్న 105 అవార్డు. డాక్టర్ షేక్ మహబూబ్ వలిపేరు మీద ఎనిమిది ప్రపంచ రికార్డులు నమోదయి ఉన్నాయి మరియు వివిధ రంగాల ద్వారా 18 డాక్టరేట్ అవార్డులు అందుకున్నారు. ఈ నెలలో షేక్ మహబూలి వలి కర్ణాటక అచివావర్ అవార్డు, గాంధీ ఇంటర్నేషనల్ పీస్ అవార్డు, ఎవరెస్ట్ అవార్డు అందుకున్నారు మరియు ఈనెల 19 తేది నా కంపేనియన్షిప్ కమ్యూనిటీ చేంజ్ మేకర్ అవార్డు విజయవాడ లో అందుకోనన్నరూ.

## మోడీ ప్రాపకం కోసం ఆ ముగ్గురు పడరాని పాట్లుతెలుగువారి ఆత్మ గౌరవాన్ని మోడీకి తాకట్టు పెట్టిన చంద్రబాబుషేక్ సైదా

మార్కాపురం అక్టోబర్ 14 శ్రీ చక్రమార్కాపురం ) జీఎస్టీ 2.ా విజయోత్సవ సభ పేరుతో ఈనెల 16వ తేదీ కర్నూల్లో ఎన్డీఏ కూటమి సారధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రధాని మోడీని పిలిచి సభను నిర్వహించి సన్మానం చేయాలనే!తలంపు సరైనది కాదని ,ఇది తెలుగు వారి ఆత్మ గౌర వాన్ని మోడీకి తాకట్టు పెట్టడమే! నని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు. దాదాపు 3,220 ఆర్టీసీ బస్సులు, వేలాది వాహనాలు ఏర్పాటు చేసి దాదాపు నాలుగు లక్షల మంది ప్రజలను సమీకరించి కోట్లాది రూపా యల ప్రజాధనం ఖర్చు చేసి ఈ సభ పెట్టడం సమంజసం కాదని, అసలే రాష్ట్ర ప్రభుత్వం పీకల్లోతు అప్పుల్లో కోరుకుని పోయిందని ఇలాంటి పరిస్థితుల్లో అప్పు చేసి పప్పు కూడు అన్న చందంగా చంద్రబాబు వ్యవహరించడం తగదని షేక్ సైదా తీవ్రంగా విమర్శించారుమోడీ తన పదకుండేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ కి చేసిందేమీ లేదని, అలాంటి ప్రధాని మోడీ ప్రాపకం కోసం చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్ లు పోటీ పడుతున్నారని సైదా ఎద్దేవా చేశారు. జీఎస్టీ పేరుతో గబ్బర్ సింగ్ టాక్స్ దేశ ప్రజలపై మోపి 100 లక్షల కోట్లు దేశ ప్రజల నుంచి దోచుకుని, ఇప్పుడు జీఎస్టీ తగ్గింపు పేరుతో నాటకం ఆడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. అలాంటి ప్రధాని మోడీ ప్రాపకం కోసం చంద్రబాబు, జగన్,పవనులు భజన బృందంగా మారి రాష్ట్ర ప్రయోజనాలను ,హక్కులను మోడీకి పణంగా పెట్టి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ నడి వీధుల్లో మంటగలుపుతున్నారని సైదా తీవ్రంగా విమర్శించారు



# సూపర్ జీఎస్టీ అమలుతో భవన నిర్మాణ ఖర్చులు తగ్గుదల. ఒక దేశం

**- ఒక పన్ను నినాదంతో జీఎస్టీ తగ్గింపు సంస్కరణలు అవగాహన సమావేశంలో ఆర్డీవో దేవరకొండ అఖిల**

రామచంద్రపురం, అక్టోబర్ 14( శ్ర చక్ర): నూతన జీఎస్టీ విధానంతో భవన నిర్మాణ రంగ వినియోగదారులకు, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కమర్షియల్ టాక్స్ జేసీ రవికాంత్ లు పాల్గొని మాట్లాడారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో జీఎస్టీ తగ్గింపు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో అఖిల మాట్లాడుతూ జిఎస్టి నూతన విధానాన్ని, ప్రభుత్వ ఉద్దేశాన్ని సభలో వివరించారు. ఒక దేశం ఒక పన్ను నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం జిఎస్టి తగ్గింపు సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ రంగంలో ఉన్నవారికి జిఎస్టి తగ్గింపు స్వాంతన కలిగిస్తుందన్నారు. 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకుంటే సుమారుగా రూ. 1.5 లక్షలు ఆదా అవుతుందన్నారు. గతంలో 4 స్లాబులుగా ఉన్న జీఎస్టీ ను 2 స్లాబ్ లుగా సంస్కరించి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా తీసుకొచ్చారన్నారు.సత్యం మాట్లాడుతూ సూపర్ జిఎస్టి –సూపర్ సేవింగ్స్ పట్ల అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించే నిమిత్తం






ప్రభుత్వం అవగాహన సదస్సులు, ఇంటింట ప్రచారం, ర్యాలీలు నిర్వహిస్తుందన్నారు. అంతిమంగా జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు కలిగే లాభాలను, చేకూరే ప్రయోజనాలను తెలియజేయడమే లక్ష్యం అన్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో ఒక నూతన అధ్యయమని పేర్కొన్నారు. విద్యా, వైద్యం కు సంబంధించిన వస్తువులపై పూర్తి రాయితీ ఇచ్చిందన్నారు. కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ సిహెచ్ రవి కాంత్మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం, వ్యవసాయ యంత్రాలు, ఆక్వా కల్చర్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గించి నూతన జిఎస్టి 2.0 అమలు చేయడం జరుగుతుందన్నారు. జిఎస్టి స్లాబ్ నూతన విధానంతో వ్యాపారాలకు, అమ్మకాలు పెరుగుదల, నిర్మాణ ఖర్చులు తగ్గుదల జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ పి సత్యనారాయణ, మున్సిపల్ డిఈ శ్రీకాంత్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డి, సెక్రటరీ సత్తిబాబు, ఎస్ కె పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కూటమి పార్టీ నాయకులు చందమామ వాసు, కడియాల రాఘవన్, కవల. నానాజీ, మేడిశెట్టి శేషారావు, మేడిశెట్టి సూర్యనారాయణ, నారపురెడ్డి బలరాం, తాడి శ్రీనివాస్, జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి,బళ్ళలక్ష్మి, భవన నిర్మాణ ప్రతినిధులు, చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపార ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జీవన ఎరువుల వాడకం ద్వారా ఖర్చు తగ్గుతోంది

### తిప్పరాజుపాలెంలో రైతులకు అవగాహన




కాజులూరు, అక్టోబర్ 14( శ్రీచక్ర) కాజులూరు మండలం తిప్పరాజుపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వి .అశోక్ ఆధ్వర్యంలో జీవన ఎరువులు ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం పెద్దాపురం సమన్వయకర్త డాక్టర్ ఏ సీతారామ శర్మ పాల్గొని జీవన ఎరువులు వాడే విధానంతో పాటు వాటి వల్ల కలిగే లాభాలు రైతులకు తెలియజేసారు .అలాగే జీవనఎరువులు అయినటువంటి అజోస్పిరిల్లం , ఫాస్ఫరస్ సొల్యూలైజింగ్ బ్యాక్టీరియా , పొటాష్ సొల్యూబులైజింగ్ బ్యాక్టీరియా మొదలైన జీవన ఎరువుల వాడకం వలన సుమారుగా 25% రసాయన ఎరువుల వినియోగం తగ్గడంతో పాటు భూసారాన్ని , భూ ఆరోగ్యాన్ని , రైతుకు పెట్టుబడి ఖర్చును కూడా తగ్గించేందుకు దోహదపడుతుందని ఈసందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ సీతారామ శర్మ ,మండల వ్యవసాయ అధికారి వి అశోక్ ,గ్రామ సర్పంచ్ యాళ్ళ ఆంజనేయ వరప్రసాద్ , రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు

## దుగ్గెంపూడి శివ గారిని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం అక్టోబర్ 14. శ్రీ చక్రమార్కాపురం మండలం ఇడుపురు గ్రామ పంచాయితీ పరిధిలోని రాజుపాలెం గ్రామం నందు దుగ్గెంపూడి శివ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజిశాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు శివ స్వగృహానికి చేరుకొని పరామర్శించడం జరిగింది

## భీమేశ్వరుని సన్నిధిలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి

### ఆలయ మర్యాదలు స్వాగతం





రామచంద్రపురం, అక్టోబర్ 14( శ్రీచక్ర)దక్షిణ కాశీగా విరాజల్లుతున్న ద్రాక్షారామం భీమేశ్వర స్వామి సన్నిధిలో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఈమేరకు మంగళవారం శ్రీమాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానాని విచ్చేసిన ఆయనకు ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకం, శ్రీమాణిక్యాంబా అమ్మవారికి,కుంకుమార్చన చేయించుకుని ఉన్నారు. వారికి ఆలయ మర్యాదాలతో దేవస్థానం అధికారులు పూర్ణకుంభ స్వాగతం, అర్చుకులు, వేదంపండితులచే, వేదఆశీర్వాశనంగావించారు.అనంతరం తీర్థ,ప్రసాదంలు అందచేసారు.వీరివెంట రామచంద్రపురం మేజిస్ట్రేట్ నాగేశ్వర నాయక్ , ధ్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్, ఆలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి:ఎమ్మెల్యే సుందరప్పు



అచ్చుతాపురం, అక్టోబర్ 14(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురంలో గల ఏపీఐఐసీ కార్యాలయంలో నియోజకవర్గ ముందస్తు ప్రణాళికలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ను రాబోయే రోజులలో ఎలా అభివృద్ధి చేయాలి అనే విషయంపై అధికారులకు దిశా నిర్దేశం చేసారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలనీ విజన్ యాక్షన్ ప్లాన్ టీమ్ ను ఆదేశించారు. వ్యవసాయం విభాగంలో అధునాతన సంస్కరణలు తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం పి4 సర్వేపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిద విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి తో నలుగురు అరెస్ట్




నాతావరం, అక్టోబర్ 14(శ్రీ చక్ర):గంజాయి రవాణా, విక్రయం మరియు నిల్వపై సమగ్ర చర్యలలో భాగంగా, నాతవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం కేసు నమోదు చేయబడింది. మంగళవారం ఉదయం 11.00 గంటల సమయంలో, నర్సీపట్నం డీఎస్పీ పీ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. రేవతమ్మ సూచనల మేంకు, నాతవరం ఎస్.ఐ వై. తారకేశ్వరరావు మరియు సిబ్బంది చమ్మ చింత జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో రెండు బైక్లపై వస్తున్న నలుగురు వ్యక్తులు పోలీసులను గమనించి వెనక్కి తిరిగి పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి వారిని అడ్డుకుని పట్టుకున్నారు. వారిని ప్రశ్నించగా, గంజాయి రవాణా చేస్తున్నట్లు వెల్లడైంది. పట్టుబడిన నిందితులు, 1). వంతల బుజ్జిబాబు (33 ఏళ్లు), వంతల గుమ్మి గ్రామం, పాడేరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా. ? ప్రధాన నిందితుడు. 2). కూతాటి శివకుమార్ (23 ఏళ్లు), వాషింగ్ మిషన్ సర్వీస్ సెంటర్, నల్గొండ జిల్లా. 3). మహమ్మద్ ఫుర్ఖాన్ (20 ఏళ్లు), అబ్బాసియా కాలనీ, నల్గొండ జిల్లా. 4). వంతల ఈశ్వర్ (19 ఏళ్లు), వంతల గుమ్మి గ్రామం, పాడేరు మండలం సంబందించిన వ్యక్తి లు గా గుర్తించారు. వీరి దగ్గర నుంచి లిక్విడ్ గంజాయి ? 1 కేజీ, లూజు గంజాయి ? మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు చమ్మగిరి ? రుబ్బసింగి ? చిట్టింపాడు ? జోగంపేట ? తాండవ ? కత్తిపూడి మీదుగా ప్రయాణిస్తున్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి

**విద్యుత్ ఉద్యోగ కార్మికుల సమస్యలపై అక్టోబర్ 15 నుండి జరిగే సమ్మెను జయప్రదం చేయండి -సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి పిలుపు.**

పరవాడ, అక్టోబర్ 14(శ్రీ చక్ర): పరవాడ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సంస్థల విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15 నుండి కార్మికులు చేసే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే క్యాడర్, ఒకే వేతనం ఇవ్వాలన్నారు. 22 పిఆర్సి ఏరియాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న నాన్ రెగ్యులర్ ఉద్యోగులను అందర్నీ అన్లిమిటెడ్ వైద్య సౌకర్యం కోటి రూపాయలు ఇన్సూరెన్స్ పథకం రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలన్నారు. జేఎల్ఎం గ్రేడ్ 2 ఉద్యోగులందరికీ ఏపీ ఎస్ సి బి సర్వీస్ రూల్స్ ను వర్తింప చేయాలన్నారు. ప్రమోషన్ ఇవ్వాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు పెండింగ్ డి ఏ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కమిటీ వేయాలన్నారు. జన్ కో, ట్రాన్స్ కో, డిస్కంలో ప్రైవేటీకరణ విధానాలను ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. చంద్రశేఖర్, పి అప్పారావు, బి నరసింగరావు, ఎం రమణ రావు, కే త్రినాథ్, కే జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## హిందువుల సొమ్ముతో హిందూ దేవాలయాలు నిర్మిస్తే మీకేంటి నష్టం షర్మిలమ్మను ప్రశ్నించిన బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ పివి కృష్ణారావు




మార్కాపురం అక్టోబర్ 14 శ్రీ చక్రమార్కాపురం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల వ్యాఖ్యానించిన వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం నుండి దళితవాడలలో హిందూ దేవాలయాలను నిర్మించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఆ సొమ్మును సేవలకుఉపయోగించండి అని వ్యాఖ్యానించడం సబబు కాదని అన్నారు. వివిధ మతాలలో ఎన్నో ఆదాయాలు ఉన్న వాటిని పక్కన పెట్టి కేవలం హిందూ దేవాలయాల నుండి వచ్చే సొమ్ముతో హిందూ దేవాలయాలు నిర్మించుకోవడం జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలా వ్యాఖ్యానించడం మంచిది కాదని అన్నారు. పేదలకు చేయవలసిన సహాయం కూటమి ప్రభుత్వంఏదోరూపేనా చేస్తుందని, మీకు అంత సేవలు చేయాలి అనిపిస్తే మీ వద్ద ఉన్న సొమ్మును తీసి దానధర్మాలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులుకోటపాటి శ్రీకాంత్జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఏ సుబ్బారావు మైనార్టీమోర్చానాయకులు బాషా అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కీటక తెగులు నివారణ మందులపై అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి బుజ్జి భాయ్



మార్కాపురం అక్టోబర్ 14 శ్రీ చక్రమార్కాపురం నికరంపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని ఆధ్వర్యంలోపత్తి పండించే రైతులతో సంభవించడం జరిగింది. ఈ సమావేశంలో నికరంపల్లి గ్రామంలో ఉన్న పత్తి పండించే రైతులు పాల్గొని, తమ పొలంలో ఉన్న కీటకాలు, తెగులు గురించి చెప్పడం జరిగింది. రైతు పొలంలోకి వెళ్లి అక్కడ కనిపించే కీటకాలను,తెగులను ఏ మందులు వేయాలో ఏమేం చేయాలో వెంటనే చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్ఎస్ అగ్రికల్చర్ డీన్ ఆర్.బి ఎస్ కే రెడ్డిమరియుఎన్ని.ఎస్. అగ్రికల్చర్ కాలేజ్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

## అక్రమ మద్యం రవాణా చేస్తున్నా వ్యక్తిపై కేసు నమోదు

యలమంచిలి, అక్టోబర్ 14(శ్రీ చక్ర ):యలమంచిలి మండలం, కృష్ణాపురం గ్రామం వద్ద మద్యం సీసాలను అక్రమం గా తరలిస్తున్న కృష్ణాపురం గ్రామానికి చెందిన అమలకంటి నాగేశ్వరరావు అను మంగళవారం సాయంత్రం 16.30 గంటల సమయంలో అతన్ని పట్టుకొని కేసు నమోదుపర్చి ఎసై ఉపేంద్ర దర్యాప్తు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఎసై మాట్లాడుతూ అక్రమంగా మద్యం రవాణా చేసిన, అమ్మిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంట సిబ్బంది పాల్గొన్నారు

## టపాకాయల దుకాణదారులకు తప్పనిసరిగా అనుమతులు: సీఐ వేమారెడ్డి వెల్లడి.

### నిబంధనలు పాటించకపోతే తపరమైన చర్యలు.





సంగం. అక్టోబర్. 14. శ్రీ చక్ర. సంఘంలో అభాసులు టపాసులు అమ్మే షాపు యజమానులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని సిఐ వేమారెడ్డి తెలిపారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నిబంధనలు అధిగమించి టపాసులు తయారుచేసిన లేదా విక్రయాలు సాగించిన అలాంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోబడుతుందని శ్రీ వేమారెడ్డి హెచ్చరించారు. సంఘంలో టపాసులు అమ్మేటువంటి షాప్ యజమానులు లైసెన్సులు తీసుకోవాలని అందులో ఇచ్చినటువంటి నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పాటించని ఎడల వారిపై చట్టపరంగా చర్య తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ వేమారెడ్డి తెలిపారు. సర్కిల్ పరిధిలో లైసెన్స్ లో కొరకు సుమారు 17 మంది దరఖాస్తులు చేసి ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జాగ్రత్తలు తీసుకోవడం వలన ప్రమాదాలు నివారించవచ్చునని అయిన తెలిపారు. వాహనదారుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి గమ్యస్థానానికి చేరుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. షాపుల వద్ద నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయవలసిన అటువంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంగం ఎస్సై రాజేష్. ఎస్ పేట ఎస్ఐ సైజులు. తదితరులు ఉన్నారు.

## కోటి సంతకాల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా పిలుపు

మార్కాపురం అక్టోబర్ 14 శ్రీ చక్రమార్కాపురం.ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 14 వ తేదీ నుండి జరుగు సంతకాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వెన్నా హనుమా రెడ్డి పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైద్యకళా శాలలను ప్రైవేటుపరం చేయడం అంటే సామాన్య ప్రజలకు వైద్య విద్యనుదూరంచేయడమేనని ఆయన విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా వైద్య విద్యను సామాన్య విద్యార్థులకు ఉచితంగా అందించాలన్న సామాజిక దృక్పథంతో గతంలో ఎన్నడు లేని విధంగా ఒకేసారి 17 మెడికల్ కళాశాలలను మన రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. నిర్మాణ దశ చివరిలో ఉన్న మెడికల్ కళాశాలను పూర్తిచేసి వినియోగం లోకి తీసుకు రావలసిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. దేశంలోనే నేనే సీనియర్ ముఖ్యమంత్రిని అని పదేపదే చెప్పుకుంటున్న చంద్రబాబు ఆయన హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో గాని, అనంతరం విభజన రాష్ట్రంలో కానీ కనీసం ఒక్క మెడికల్ కాలేజీని కూడా తీసుకొని రాలేకపోయారని ఆయన విమర్శించారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడాన్ని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుమయులకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చేందుకే మెడికల్ కళాశాలను కొంతమంది వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నారని ఆయన విమర్శించారుఇప్పటికైనా ప్రజాగ్రహన్ని చవి చూడక ముందే మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, లేనిచో తమ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి పాలక వర్గాన్ని హెచ్చరించారు.



## 2061 నాటి ఒత్తిడికి తగ్గట్టుగా రెడీ అవుతున్న బెజవాడ రైల్వేస్టేషన్

విజయవాడ, అక్టోబరు 14, విజయవాడ రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. ఇక మీదట ఈ స్టేషన్‌లో విమానాశ్రయం తరహా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. రానున్న 30 ఏళ్ల ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ని అభివృద్ధి చేయబోతున్నారు. నీతి ఆయోగ్ ఈ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో చేపట్టే ఈ ప్రాజెక్టుతో స్టేషన్ రూపురేఖలే మారిపోనున్నాయి. స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెరగడమే కాక.. లిఫ్టులు, ఎస్కెలెటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించబోతున్నారు. భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధానమైన రైల్వే స్టేషన్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది. దీనిలో భాగంగా విజయవాడ రైల్వే స్టేషన్ రూపు రేఖలు మార్చేందుకు సిద్ధమయ్యింది. వందల కోట్లరూపాయల నిధులు వెచ్చించి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. రానున్న 30 ఏళ్ల పాటు ప్రయాణికులు అవసరాలు తీర్చేలా స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. పీపీపీ విధానంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈక్రమంలో రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెంచనున్నారు. ఆ వివరాలు..కేంద్రం ప్రభుత్వం చొరవతో.. విజయవాడ రైల్వేస్టేషన్‌ను విమానాశ్రయానికి ధీటుగా అభివృద్ధి చేయనున్నారు. వచ్చే 30 ఏళ్లలో ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ను ఆధునికీకరించనున్నారు. ఈ అభివృద్ధి పనులకు తాజాగా నీతి ఆయోగ్ ఆమోదం తెలిపింది. ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈమేరకు రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ పనుల టెండర్లకు సంబంధించి తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. డిసెంబర్ 31 లోపు టెండర్లు దాఖలు చేయాలని తెలిపింది.ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్‌లో రోజుకు లక్ష నుంచి 2 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే మరో 30 ఏళ్లలో అనగా 2061 నాటికి ప్రయాణికుల సంఖ్య 4-5 లక్షలకు చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా స్టేషన్‌ను తీర్చిదిద్దనున్నారు.ప్రస్తుతం రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వైపు మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. త్వరలోనే పశ్చిమ వైపు కూడా రైల్వే స్టేషన్‌ను విస్తరించనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వన్‌టౌన్ వైపు 2, 3 అదనపు ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

## 22 ఏ కింద‌కు ఎకరాల భూమి అమ్మకోలేరు..వాడుకోలేరు

ఏలూరు, అక్టోబరు 14, కొరందరికీ ఎకరాల కొద్దీ భూమి ఉంది. కానీ ఏదైనా అత్యవసం అయితేనో.. ఆడబిడ్డకో ఇవ్వలేరు.. వారసులకు పంచలేరు. చుట్టూ నీరున్నా.. తాగడానికి పనికి రాదు అన్న చందంగా ఉంది వారి పరిస్థితి. ఎకరాల కొద్దీ భూములున్నా అవన్నీ 22ఎ(నిషేధిత ఆస్తుల) జాబితాలో ఉండటంతో.. ఇటు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేక భూ యజమానులు నరకం చూస్తున్నారు. అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధుల భూములు చేతులు మారినా.. గత ప్రభుత్వం ఫ్రీహోల్డ్‌లో పెట్టి అమ్మకాలు ఆపేసింది. సుమారు 15 వేల ఎకరాల భూములు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి.భూమి ఉంటే మనిషికి కొండంత భరోసా. ఎంత పెద్ద కష్టం వచ్చినా సరే.. తీర్చుకోవచ్చు అనే ధీమా ఉంటంది. చిన్న చిన్న అక్కర్లకు అయితే భూమిని తాకట్టు పెట్టి రుణం పొందవచ్చు. పెద్ద సమస్య వస్తే.. భూమిని అమ్ముకుని కష్టం నుంచి బయపడవచ్చు. ఆడబిడ్డ పెళ్లికి కట్నంగా కూడా ఇవ్వొచ్చు. భూమి ఉంటే మనిషికి తల్లి దగ్గర ఉన్నంత భరోసా ఉంటుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే రైతులది విచిత్రమైన పరిస్థితి. వారందరి పేరు మీద వేల ఎకరాల భూములున్నా.. వారికి అక్కరకు రాకుండా పోతున్నాయి. పోని వారసులకు పంచుదామా అంటే దానికి వీలు లేకుండా ఉంది. అసలేంటి సమస్య అంటే..పశ్చిమ గోదావరి జిల్లాలోని చాలా మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. వారి పేరు మీద ఎకరాల కొద్దీ భూములున్నా.. ఇటు ఆర్థిక అవసరాలకు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేని దుస్థితిలో ఉన్నారు. కారణం వారి భూములు 22ఎ జాబితాలో ఉండటం. అదేలా జరిగింది అంటే.. ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్స్ ఈ జాబితాలోకి వస్తాయి. ఈ భూములను అమ్ముకోలేరు.. వారసులకు పంచలేరు.మండలంలో అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గతంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధులు, సైనికులకు కేటాయించిన భూములను కొందరు అమ్ముకున్నారు. ఈ భూములు పలుమార్లు చేతులు మారాయి. అయితే గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ భూములను ఫ్రీహోల్డ్‌లో పెట్టింది. వాటి అమ్మకాలు, కొనుగోళ్లను నిలిపివేసింది. ఈ భూములకు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, అడంగల్ పత్రాలు, పాస్‌పుస్తకాలు వంటివి ఉన్నా సరే.. పాలకుల నిర్ణయాల వల్ల సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అయినా తమ సమస్యను పరిష్కరిస్తుందని వారు ఆశించారు. కానీ రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. ఈక్రమంలో తాజాగా పెదవేగి మండలానికి చెందిన కొందరు.. కోర్టు అనుమతితో భూములను రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే ఈ సమస్య ఎదుర్కొంటున్న అందరూ ఇలా కోర్టుకు వెళ్లడం సాధ్యం కాదు. కనుక ప్రభుత్వమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.పెదవేగి మండలంలోనే అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటుంది. ఈ భూముల సమస్యలను పరిష్కరించాలని బాధితులు పీజీఆర్ఎస్‌లోనూ విన్నవించుకున్నారు. అయినా ప్రయోజనం లేదని తెలుస్తోంది. ఈ భూములపై ప్రతి వారం కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. సరైన పత్రాలు ఉన్న భూములను ఈ జాబితా నుంచి తొలగిస్తామని వెల్లడించారు. వాటి క్రయ, విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నామని.. ఈ మేరకు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చామని వారు పేర్కొన్నారు

# ఆర్థిక రాజధానిగా వైజాగ్

విశాఖపట్టణం, అక్టోబరు 14, జకీయంగా కొందరికి అరుదైన అవకాశాలు వస్తుంటాయి. కానీ సద్వినియోగం చేసుకునేది కొందరే. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కొందరికి అనూహ్యంగా మంత్రి పదవులు దక్కాయి. అటువంటి వారిలో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ఒకరు. కీలకమైన ఐటి, పరిశ్రమల శాఖను దక్కించుకున్నారు. తన సమర్థతను నిరూపించుకోగల గొప్ప అవకాశం లభించింది. కానీ పదవిలో ఉన్నప్పుడే కాదు.. దిగిపోయిన తరువాత కూడా ఆయన చేస్తున్న ప్రకటనలు దిగజారుడుగా ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సోషల్ మీడియాలో ఆయన వినోదాన్ని పంచే నేతగా మిగిలిపోయారు. తన పదవీకాలంలో శాఖపరమైన ప్రగతి కంటే.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లను ఎద్దేవా చేసేందుకే అన్న రీతిలో వ్యవహరించారు.అయితే ప్రస్తుతం విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు నారా లోకేష్. ఐటీ శాఖను కూడా నిర్వహిస్తున్నారు. పరిశ్రమల శాఖను టీజీ భరత్ చూస్తున్నారు. అయినా సరే లోకేష్ వ్యక్తిగతంగా చొరవ తీసుకొని ఢిల్లీ, ముంబై తదితర నగరాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటీ కంపెనీలు తీసుకొస్తున్నారు. విశాఖను ఐటీ హబ్ గా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. నిన్ననే విశాఖలో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ లాండింగ్ స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.అయితే లోకేష్ లో ఒక విజినరీ కనిపిస్తోంది. రాజకీయ విమర్శలను పక్కన పెడితే.. 16 నెలల కాలంలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు విశాఖ జిల్లాకు వచ్చాయి. రాబోయే ఐదేళ్లలో మరిన్ని రాబోతున్నాయి. భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. జనాభాతో పాటు వాహనాల రద్దీ కూడా పెరుగుతుంది. ఆ సమయంలో ఫ్లై ఓవర్లు నిర్మించడం కాదు.. ఇప్పుడే మొదలుపెట్టి పరిశ్రమలు, ఐటీ పరిశ్రమలు వచ్చే సమయానికి విశాఖలో మౌలిక వసతులు కల్పించాలన్నది లోకేష్ లక్ష్యంగా కనిపిస్తోంది. అందులో భాగంగా క్లీన్ సిటీని టార్గెట్ చేసింది విశాఖ నగర పాలక సంస్థ. తెలంగాణకు హైదరాబాద్ ఏ విధంగా గుండెకాయ వంటిదో.. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాఖ నగరం ఆర్థిక, పారిశ్రామిక, ఐటీ రాజధానిగా మార్చేందుకు లోకేష్ ఒక లక్ష్యంతో పని చేస్తున్నారు. ఆయన చేస్తున్న కృషి మాత్రం ఇప్పుడు వర్క్ అవుట్ అయ్యేలా ఉంది. తనకు వచ్చిన అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.గ్లోబల్ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈఓ ఎస్. రవి కుమార్ నవంబర్‌లో విశాఖపట్నం పర్యటించనున్నారు. తమ కొత్త క్యాంపస్‌ను ఆయన ఫైనల్ చేసే అవకాశం ఉంది. డెలవప్‌మెంట్ సెంటర్ ను డిసెంబర్‌లో ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీ హబ్‌గా విశాఖపట్నంను బలోపేతం చేసేందుకు ఈ చర్య భాగంగా, కంపెనీ రూ.1,583 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 8,000 ఉద్యోగాలు లభిస్తాయి. కాగ్నిజెంట్, భారతదేశంలో 3.36 లక్షల మంది ఉద్యోగులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ సర్వీసెస్ కంపెనీలలో ఒకటి. ఈ కొత్త క్యాంపస్ కపులుప్పాడ ఎ హిల్స్‌లో 22 ఎకరాల్లో డెవలప్ అవుతుంది. మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేసి, 2029 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. మొదటి దశలో 800 మంది సిబ్బందిని తాత్కాలిక ఫెసిలిటీలో ఏర్పాటు చేసి, 2026 ప్రారంభంలో ఆపరేషన్స్ మొదలుపెట్టనున్నారు. అయితే, డెవలప్‌మెంట్ సెంటర్‌ను ముందుగా డిసెంబర్‌లో ప్రారంభించడం ద్వారా, స్థానిక టాలెంట్‌ను త్వరగా ఉపయోగించుకోవాలని కంపెనీ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. విశాఖపట్నంలో ఈ క్యాంపస్ మా భారతీయ విస్తరణలో ముఖ్యమైన మైలురాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు. ఈ నగరం అందుబాటులో ఉన్న టాలెంట్, బలమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో విశాఖమా వ్యూహానికి సరిపోతుంది," అని సీఈఓ రవి కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాజెక్టు ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, క్లౌడ్ సర్వీసెస్‌పై దృష్టి పెట్టి, గ్లోబల్ క్లయింట్లకు సేవలు అందజేయనుంది. విశాఖపట్నం ఎ సెక్టర్ కు మంచి రోజులు వచ్చాయి.

## పిడిఎఫ్ బియ్యం గుర్తించేందుకు 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లు

విజయవాడ, అక్టోబరు 14, రాష్ట్రంలోని వేర్వేరు పోర్టుల ద్వారా పిడిఎఫ్ బియ్యం.. విదేశాలకు తరలిపోతోంది. పౌరసరఫరాల అధికారుల తనిఖీల్లో అనేక సందర్భాల్లో ఈ విషయం బయటపడింది. కేసులు కూడా పెట్టారు. కాకినాడ పోర్ట్ లో రేషన్ బియ్యం వ్యవహారంలో సిట్ ఎంక్వయిరీ కూడా నడుస్తోంది. ఇక విశాఖ పోర్టు నుంచి కూడా బియ్యం విదేశాలకు తరలిపోతుందనేది పౌరసరఫరాల శాఖ గట్టిగా నమ్ముతుంది. ఇటీవల తరలించేందుకు గోడౌన్లో సిద్ధంగా ఉంచిన బియ్యన్ని కూడా అధికారులు గుర్తించారు. ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ను మరింత పటిష్టం చేశారు.నిఖీ చేస్తున్న సమయంలో ఆ బియ్యంపై అనుమానం వస్తే వాటిని ల్యాబ్ కు పంపి పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే వాటిపై ఒక నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. ఆ రిపోర్టు వచ్చేలోగా ఈ రవాణా సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయి అనేది.. గతంలో అనేకమంది ఎగుమతిదారులు పౌరసరఫరాల మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే.. వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చింది.. బియ్యం పై అనుమానం వచ్చిన వెంటనే చెక్ చేసి అప్పటికప్పుడు నిర్ధారించుకునేలా ఓ సరికొత్త ప్రణాళికనూ సిద్ధం చేసింది ప్రభుత్వం. పౌరసరఫరాల శాఖ ప్రత్యేక మొబైల్ ర్యాపిడ్ కిట్లను రంగంలోకి దింపింది. 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లను సిద్ధం చేసింది. వాటిని పౌరసరఫరాల శాఖ అధికారులకు నుంచి ఎన్ఫోర్స్మెంట్ పటిష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్..పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అందిస్తున్నందని.. ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిట్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే.. ఈ ద్రావణాలు ఆ బియ్యంపై చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని.. బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం ఎక్కువగా తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని.. ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి.. సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు మంత్రి.ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని.. అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నామన్నారు. బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖ పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్ లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని.. 33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారుకాకినాడ పోర్టులో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు.. వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టుల నుండి అక్రమ రవాణా జరగకూడదని.. అందుకే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు అందించడం జరిగిందని, 89% మంది వీటి ద్వారా రైస్ తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. వినియోగదారులకు బియ్యం సంబంధించిన సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్రంలోని 29,752 చౌక ధర దుకాణాలలో ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 లక్షల 35 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుంటే.. ఈ ప్రభుత్వం గత 14 నెలలో 245 కోట్ల విలువైన 5 లక్షల 65 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 230 క్రిమినల్ కేసులు పెట్టామని.. కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో కూడా అలాంటి బియ్యం అక్రమ రవాణా జరగకుండా కంటైనర్ పోర్టు సందర్శించి సమావేశాలు నిర్వహించి హెచ్చరించడం జరిగిందన్నారు. న్యాయంగా, సక్రమంగా జరిపే వ్యాపారానికి ఆటంకాలు కలుగకుండా సహకరిస్తామని అప్పుడే తెలిపామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తామని కఠినంగా కూడా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు.పోర్టిఫైడ్ రైస్ అంటే 100 కేజీల బియ్యం లో ఒక కేజీ మల్టీ విటమిన్ మిక్స్, ఐరన్ తో కూడిన రైస్ కలుపుతారని.. అన్నారు పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్. వీటి పై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహ ఉన్నదని, నిజానికి బియ్యాన్ని పిండి చేసి దానిలో దాన్లో మల్టీ విటమిన్ మిక్స్ కలుపుతారన్నారు. ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు కలిగిన ఆహారం అని ఆయన పేర్కొన్నారు.

# జంక్ ఫుడ్ మరియు స్మోకింగ్ గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుందా?నిపుణులు చెప్పే వాస్తవాలు ఇవి..



ప్రస్తుత కాలంలో చిన్న, పెద్దా ఇలా అన్ని వయసుల వారిలోనూ జంక్ ఫుడ్ మోజు కనిపిస్తోంది. జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. ఇదే కాకుండా, పెద్ద సంఖ్యలో ప్రజలు ధూమపానం చేయడం మనం మన చుట్టు పక్కల చూస్తూ ఉంటాం. ధూమపానం ఆరోగ్యానికి కూడా చాలా ప్రమాదకరం. అలాగే అధిక కొవ్వు, అధిక ఉప్పు, అధిక చక్కెర లేదా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం నేరుగా ధమనులలో ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తుంది. ఈ ఫలకం మీ శరీరం అంతటా రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది మరియు పరిమితం చేస్తుంది, ఫలితంగా గుండె జబ్బులు, గుండెపోటు మరియు స్ట్రోక్ వచ్చే ప్రమాదం చాలా ఎక్కువ.ప్రస్తుతం గుండె జబ్బుల కేసులు వేగంగా పెరుగుతుండటంతో యువత కూడా వీటి బారిన పడుతున్నారు. జంక్ ఫుడ్ మరియు ధూమపానం గుండెపోటుకు కారణమవుతుందా? ఈ ప్రశ్న మీ మదిలో కూడా మెదులుతున్నట్లయితే, నిపుణుల నుండి దాని గురించి మరింత సమాచారంతో వాస్తవాన్ని ఈ కథనంలో తెలుసుకుందాం..నిపుణుల అభిప్రాయం ప్రకారం న్యూ ఢిల్లీలోని అపోలో హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వనితా అరోరా అభిప్రాయం ప్రకారం, ఈ మధ్యకాలంలో జంక్ ఫుడ్స్ తినేవారి సంఖ్య బాగా పెరిగింది. జంక్ ఫుడ్‌లో కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్స్ పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది, ఇవి గుండెకు ప్రమాదకరం. ధూమపానం గురించి మాట్లాడుతూ, ఇది గుండె మరియు ఊపిరితిత్తులకు ప్రాణాంతకం. ధూమపానం హృదయ ధమనుల గోడను దెబ్బతీస్తుంది, ఇది గుండెకు రక్త సరఫరాను నిలిపివేస్తుంది మరియు రక్తం గడ్డకట్టడానికి దారితీస్తుంది. ఇది గుండెపోటుకు కారణం కావచ్చు. సాధారణ భాషలో, జంక్ ఫుడ్ మరియు ధూమపానం రెండూ గుండె ఆరోగ్యానికి ప్రమాదకరమని చెప్పవచ్చు.మహిళల ఆరోగ్యానికి ప్రమాధకరంగా పొంచి ఉన్న ఈ సమస్యల గురించి తప్పక తెలుసుకోండి..ప్రాణాలను కాపాడుకోండి..మహిళల ఆరోగ్యానికి ప్రమాధకరంగా పొంచి ఉన్న ఈ సమస్యల గురించి తప్పక తెలుసుకోండి..ప్రాణాలను కాపాడుకోండి.గుండె జబ్బులకు అతి పెద్ద కారణంనేటి కాలంలో గుండె జబ్బుల రోగులు వేగంగా పెరుగుతున్నారని డాక్టర్ వనితా అరోరా చెప్పారు. షాకింగ్ విషయం ఏంటంటే.. యువత కూడా దీని బారిన పడుతున్నారు. అధిక ఒత్తిడి, రక్తపోటు, మధుమేహం, అధిక లిపిడ్‌లు, కుటుంబ చరిత్ర, ఊబకాయం, పడక ఆహారపు అలవాట్లు మరియు అతి తక్కువ శారీరక శ్రమతో కూడిన జీవనశైలి గుండె జబ్బులకు ప్రధాన కారణంగా మారుతోంది. ఇది కాకుండా, ధూమపానం, కాలుష్యం వంటి అనేక ఇతర అంశాలు కూడా గుండె జబ్బులకు కారణమవుతాయి.పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్–రోబోటిక్ సర్జరీనీతీ సెక్స్ తో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చుపురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్–రోబోటిక్ సర్జరీనీతీ సెక్స్ తో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చుగుండె జబ్బులకు ఫాస్ట్ ఫుడ్స్ కారణమా:ఫాస్ట్ ఫుడ్ అనుకూలమైన, చవకైన భోజన ఎంపికగా అనిపించవచ్చు, అయితే ఇది తరచుగా అదనపు కేలరీలు, కొవ్వు, ఉప్పు, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు మరియు కొలెస్ట్రాల్‌లను కలిగి ఉంటుంది. ఫాస్ట్‌ఫుడ్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలను నిర్ణయించడంలో ఆసక్తి పెరిగింది. ఫాస్ట్ ఫుడ్ వల్ల గుండె జబ్బులు వస్తాయని శాస్త్రవేత్తలు ఇప్పటి వరకు నిర్ద్వంద్వంగా చెప్పలేకపోతున్నారు. అయితే, జనాభా అధ్యయనాలు ఫాస్ట్ ఫుడ్ వినియోగానికి మరియు గుండె జబ్బుల కారణంగా అభివృద్ధి చెందే లేదా చనిపోయే ప్రమాదానికి మధ్య సంబంధాన్ని గుర్తించాయి.స్టొమక్ క్యాన్సర్ మీరనుకున్నంత చిన్న విషయం కాదు: మనం గుర్తించలేని 7 రకాల క్యాన్సర్లు ఉన్నాయిస్టొమక్ క్యాన్సర్ మీరనుకున్నంత చిన్న విషయం కాదు: మనం గుర్తించలేని 7 రకాల క్యాన్సర్లు ఉన్నాయిమీరు తినే ఆహారం ఆరోగ్యకరమైనదిగా ఉండాలిమీరు ఎంత తరచుగా ఫాస్ట్ ఫుడ్ తింటారు? వాటిలో మీరు ఎంచుకునే ఆహారాలు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఎందుకంటే అది మీ ఆరోగ్యంపై చూపే ప్రభావంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.ముఖ్యంగా మీరు ఫాస్ట్ ఫుడ్ ఆర్డర్ చేసినప్పుడు, వేయించిన లేదా రొట్టెలకు బదులుగా కాల్చిన చికెన్ (రోస్ట్ లేదా గ్రిల్డ్ చికెన్) వంటి ఆరోగ్యకరమైన ఎంపికల కోసం మెనుని చెక్ చేయండి.సలాడ్‌ను ఆర్డర్ చేయండి, కానీ బేకన్ బిట్స్, చీజ్ మరియు సాధారణ సలాడ్ డ్రెస్సింగ్ వంటి వాటికి దూరంగా ఉండండి.తినే పరిమాణం అందుబాటులో ఉన్న అతి చిన్న సర్వింగ్ పరిమాణాన్ని ఎంచుకోండి మరియు అది పెద్దదిగా కనిపిస్తే, వెంటనే భాగాన్ని సగానికి విభజించండి.అనేక రెస్టారెంట్లు ఇప్పుడు పోషకాహార సమాచారాన్ని మెనుతో పాటు పొందుపరుస్తున్నాయి, ఇది మీకు ఆరోగ్యకరమైన ఎంపికలను ఎంచుకోవడంలో సహాయపడుతుంది.గుండె జబ్బులు రాకుండా ఎలా నివారించాలి?డాక్టర్ వనిత ప్రకారం, మీరు గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే, మీరు మీ రక్తపోటు, చక్కెర స్థాయి మరియు బరువును నియంత్రించాలి.ప్రతి రోజూ మీరు తీసుకునే ఆహార పానీయాల నుండి, ప్రతిరోజూ వ్యాయామం చేయడం మరియు ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండాలి.అలాగే మీరు ఆరోగ్యకరమైన నేనెతో తక్కువ నూనెతో ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తినాలి, కొలెస్ట్రాల్ మరియు కార్బోహైడ్రేట్లను సాధ్యమైనంత తగ్గించవచ్చు.ఆరోగ్యవంతులు కూడా రెగ్యులర్ చెకప్‌లు చేయించుకోవాలి మరియు గుండె సమస్యలతో బాధపడుతున్న వారు సమయానికి మందులు తీసుకోవాలి. ఏదైనా సమస్య ఉంటే వెంటనే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించాలి.

# ప్రతి 15 రోజులకోసారి ఎందుకు ఫేషియల్ చేయించుకోవాలి, డెర్మటాలజిస్ట్ ఏం చెబుతారు

ప్రతి కొన్ని రోజులకొకసారి చర్మం లోతుగా శుభ్రపరచబడాలనడంలో సందేహం లేదు. దీనితో పాటు పోషకాహారం కూడా చాలా ముఖ్యం. ఫేషియల్ ఈ రెండు అవసరాలను చాలా చక్కగా తీరుస్తుంది. ఈ కారణంగానే మీరు ఏ స్కిన్ స్పెషలిస్ట్ వద్దకు వెళ్లినా ఫేషియల్ చేయించుకోమని ఖచ్చితంగా అడుగుతారు. సాధారణంగా మహిళలు నెలకు ఒకసారి లేదా రెండు నెలలకు ఒకసారి చేస్తారు. అయితే నెలకు రెండుసార్లు అంటే 15 రోజులకు ఒకసారి ఫేషియల్ చేసుకుంటే చర్మానికి మేలు జరుగుతుందని మీకు తెలుసా? దీని గురించి డెర్మటాలజిస్ట్ ఏమంటున్నారో ఈ కథనంలో తెలుసుకుందాం..15 రోజులకు ఒకసారి ఫేషియల్ చేయించుకోవడం వల్ల చర్మం శుభ్రపడుతుంది. ఇది దుమ్ము, ధూళి, జిడ్డు నుండి చర్మ రంధ్రాలను శుభ్రపరుస్తుంది మరియు చర్మంలో మృత కణాలను తొలగిస్తుంది. అలాగే చర్మాన్ని అందవిహీనంగా మార్చే బ్లాక్ హెడ్స్ నుండి వైట్ హెడ్స్, మొటిమలతో ఏర్పడిన మచ్చలను తొలగిస్తుంది. ఇలా చర్మానికి హాని కలిగించే వ్యర్థాలను నెలకు రెండుసార్లు తొలగిస్తే, చర్మం మరింత ఆరోగ్యంగా మరియు మెరుస్తూ ఉంటుంది.మీ తలలో మొటిమలు ఉన్నాయా?మొటిమలు దురుదపెడుతున్నాయా? వాటికి కారణాలు, నివారణ ఇక్కడ తెలుసుకోండి!మీ తలలో మొటిమలు ఉన్నాయా?మొటిమలు దురుదపెడుతున్నాయా? వాటికి కారణాలు, నివారణ ఇక్కడ తెలుసుకోండి!ఫేషియల్ గురించి నిపుణులు ఏమంటున్నారు?డెర్మటాలజిస్ట్ రష్మీ శెట్టి మాట్లాడుతూ.. నెలకు ఎన్నిసార్లు ఫేషియల్




చేయించుకోవాలనే విషయంలో ఎలాంటి రూల్ లేదు. మీకు పొడి చర్మం ఉన్నట్లయితే, నెలకు రెండుసార్లు ఫేషియల్ చేయించుకోవడం వల్ల మీ చర్మాన్ని తేమగా మరియు మీ ముఖం అందంగా, కాంతివంతంగా ఉంచుతుందని ఆమె చెబుతున్నారు. పొడి చర్మం ఉన్న వ్యక్తులు మూసుకుపోయిన చర్మ రంధ్రాలు లేదా వైట్ హెడ్స్ మరియు బ్లాక్ హెడ్స్ కలిగి ఉంటారు. అందుకోసం 15 రోజులకు ఒకసారి చర్మాన్ని శుభ్రం చేసుకోవచ్చని వైద్యులు తెలిపారు. అయితే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు ఫేషియల్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి, అలాంటి చర్మం త్వరగా చికాకు పడుతుంది, దీని వల్ల సమస్యలు తలెత్తుతాయని డాక్టర్ రష్మీ సూచిస్తున్నారు.హాట్ అరోమా ఆయిల్ మేనిక్యూర్ గురించి మీకు తెలుసా? రఫ్ హ్యాండ్స్ ని చేతిని మృదువుగా చేస్తుంది!హాట్ అరోమా ఆయిల్ మేనిక్యూర్ గురించి మీకు తెలుసా? రఫ్ హ్యాండ్స్ ని చేతిని మృదువుగా చేస్తుంది!ఫేషియల్ ఎలా పనిచేస్తుందిఫేషియల్ అనేది స్కిన్ కేర్ ట్రీట్‌మెంట్, ఇది ఒక గంట నుండి గంటన్నరలోపు ప్రయోజనాలను పెంచడానికి ఉత్పత్తులు మరియు పద్ధతుల కలయికను ఉపయోగించాలి. ఇందులో ఎక్స్‌ఫోలియేషన్ ద్వారా డెడ్ స్కిన్ మరియు మలినాలను తొలగిస్తారు. దీనితో పాటు, సాఫ్ట్ గా ఉండే ఫేస్ ప్యాక్ లు మరియు క్రీములు చర్మానికి ఓదార్పు మరియు హైడ్రేషన్ ఇవ్వబడుతుంది. అలాగే, చేతితో సున్నితంగా మసాజ్ చేయడం వల్ల వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి మరియు ముఖం యొక్క ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడతాయి.ఉస్త్రాసనం (క్యామెల్ పోజ్): నడుముకు బలం చేకూర్చి శరీరానికి శక్తినిస్తుందిఉస్త్రాసనం (క్యామెల్ పోజ్): నడుముకు బలం చేకూర్చి శరీరానికి శక్తినిస్తుందిఫేషియల్ ఎలా చేసుకోవాలి?స్టెప్ చ 1: ముఖం క్లెన్సర్‌తో శుభ్రం చేయబడుతుంది.స్టెప్ చ 2: చర్మం స్క్రబ్ ఉపయోగించి ఎక్స్‌ఫోలియేట్ చేయబడుతుంది.స్టెప్ చ 3: చర్మంలో వ్యర్థాలను తొలగించడానికి ఒక ఫేస్ మాస్క్ ఉపయోగపడుతుంది. ఇది సుమారు 10 నుండి 15 నిమిషాలు ఉంచబడుతుంది.స్టెప్ చ 4: ఫేషియల్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన క్రీమ్‌లతో మసాజ్ చేస్తారు. ఈ సమయంలో, మసాజ్ పద్ధతులను ఉపయోగించి చర్మాన్ని సడలించడం మరియు ముఖాన్ని ఆకృతి చేయడంపై దృష్టి కేంద్రీకరించబడుతుంది. ఇది సుమారు 20 నిమిషాల నుండి అరగంట వరకు జరుగుతుంది.స్టెప్ చ 5: ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత, ఫేస్ ప్యాక్ అప్లై చేయాలి. ఇది దాదాపు 15 నుండి 20 నిమిషాల వరకు ఉంటుంది.స్టెప్ చ 6: ముఖాన్ని మళ్లీ శుభ్రం చేసుకున్న తర్వాత, ఫేస్ క్రీమ్ మరియు సన్‌స్క్రీన్ అప్లై చేయాలి.ఇంట్లో ఫేషియల్ ఎలా చేయాలిస్టెప్ చ 1: సున్నితమైన ఫేస్ వాష్‌తో మీ ముఖాన్ని శుభ్రం చేసుకోండి.స్టెప్ చ 2: ఇంట్లో తయారు చేసిన లేదా మార్కెట్‌లో కొనుగోలు చేసిన స్క్రబ్‌తో మీ ముఖాన్ని కనీసం 5 నిమిషాల పాటు స్క్రబ్ చేయండి.స్టెప్ చ 3: ముఖం మీద ఆవిరిని తీసుకోండి, దీని తర్వాత ఏవైనా ఉత్పత్తులు వర్తించబడతాయి, అవి బాగా గ్రహించబడతాయి.స్టెప్ చ 4: రిచ్ మాయిశ్చరైజర్‌తో మీ ముఖాన్ని 10 నిమిషాల పాటు మసాజ్ చేయండి. ఈ సమయంలో, స్ట్రోక్‌లను ఎలా ఉంచుకోవాలో మీరు ఇంటర్నెట్‌లో వీడియోల సహాయం తీసుకోవచ్చు.స్టెప్ చ 5: ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత, ఇంట్లో తయారుచేసిన లేదా మార్కెట్ నుండి తెచ్చిన ఫేస్ ప్యాక్‌ను అప్లై చేయండి. 15 నిమిషాలు అలాగే ఉంచండి.స్టెప్ చ 6: గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసి, ఆపై క్రీమ్ రాయండి.మీకు అవసరం అనుకుంటే: మీకు కావాలంటే, మీరు బాదం నూనె లేదా చర్మానికి సరిపోయే ఏదైనా ముఖ్యమైన నూనెను కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

# మహిళల ఆరోగ్యానికి ప్రమాధకరంగా పొంచి ఉన్న ఈ సమస్యల గురించి తప్పక తెలుసుకోండి..ప్రాణాలను కాపాడుకోండి..



సమాజంలో స్త్రీ మరియు పురుషులు జీవితం చాలా ముఖ్యం. జీవనశైలిలో ఎన్నో మార్పులు, మానవ శరీరాలను ప్రభావితం చూపుతాయి. స్త్రీ మరియు పురుషులు జీవితంలో ఎన్నో ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉన్నప్పటికీ, మగవారి కంటే ఆడవాళ్ళను ఎక్కువగా ప్రభావితం చేస్తే ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. స్త్రీ మరియు పురుషులతో పోల్చితే, శారీరకంగా మరియు వ్యాధినిరోధక శక్తిలోనూ వ్యత్యాసం ఉన్నా, మహిళ ఆరోగ్యానికి సంబంధించి చాలా వరకూ మహిళలు కానీ లేదా అమ్మాయిలకు కానీ తెలియదు. ఇలా చేయడం వల్ల మహిళల్లో వారికి తెలియకుండానే కొన్ని రకాల వ్యాధులు ప్రతి వయస్సులో వారిని వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తాయి. ఇలా సమయంలో మహిళలు సైరన సమయంలో వారి శరీరం మరియు వారికి పొంచి ఉన్న సంబంధిత వ్యాధుల గురించి ముందుగానే పసిగట్టినట్లేతే, వారు తమను తాము రక్షించుకోగలరు. అలా ముందుగా గుర్తించగల వ్యాధులు గురించి ఈ కథనంలో మనం ఇప్పుడు తెలుసుకుందాం..మహిళల్లో కనిపించే సాధారణ వ్యాధులుబ్రెస్ట్ క్యాన్సర్: ప్రాణాంతకమైన వివిధ రకాల క్యాన్సర్స్ లో బ్రెస్ట్ క్యాన్సర్ ఒకటి. మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్‌ను సైలెంట్ కిల్లర్ అంటారు. ఎందుకంటే ఇది చివర స్టేజ్ వరకూ తెలియకుండా ఉంటుంది. దీని కారణంగా, ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మిలియన్ల మంది మహిళలు తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ఈ కారణం చేతనే, ప్రతి స్త్రీ 25 సంవత్సరాలు దాటిన తర్వాత గైనకాలజిస్ట్ ద్వారా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. బ్రెస్ట్ హెల్త్ గురించి తెలుసుకోవడానికి, ముఖ్యంగా ఎక్స్–రే మామోగ్రఫీ, బ్రెస్ట్ అల్ట్రాసౌండ్, ఓఖీఎ, అు మరియు ఖఇు స్కాన్ వంటి ఇమేజింగ్ పరీక్షల ద్వారా ఈ సమాచారాన్ని పొందవచ్చు.హార్ట్ అటాక్:పురుషులతో పోల్చితే గుండె జబ్బులు స్త్రీలలో ఎక్కువ. మహిళల్లో ఎక్కువగా మరణానికి కారణా గుండె జబ్బులు. గుండె జబ్బు సాదారణ లక్షణాలు తరచూ ఛాతీలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నడవలేకపోవడం, చేతుల్లో బలహీనత. అంతే కాదు కొన్ని సమయాల్లో మహిళలు వికారం లేదా వాంతులు అనుభవించడం కూడా గుండె జుబ్బు యొక్క లక్షణం కావచ్చు. స్త్రీలు ఈ లక్షణాలను సాధారణంగా నిర్లక్ష్యం చేస్తుంటారు. ఔఓ ప్రకారం, మహిళలకు రుతుక్రమం(పీరియడ్స్) ఉన్నంత కాలం, వారి గుండె జబ్బుల ప్రమాదం తక్కువగా ఉంటుంది. అయితే మెనోపాజ్ తర్వాత, దీని ప్రమాదం పెరుగుతుంది. దీనికి కారణం బ్లడ్ ప్రెజర్ లొ మార్పు, కొలెస్ట్రాల్ పెరుగుదల మరియు ఈస్ట్రోజెన్ ఉత్పత్తి తగ్గడం మొదలైనవి.క్యాన్సర్ చికిత్స తర్వాత శృంగార కోరికలు తగ్గుతాయా? సరిగ్గా సెక్స్ చేయలేరా?క్యాన్సర్ చికిత్స తర్వాత శృంగార కోరికలు తగ్గుతాయా? సరిగ్గా సెక్స్ చేయలేరా?

ఋఎ (యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్):యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ ప్రతి స్త్రీ తన జీవితకాలంలో ఎదుర్కొనే సమస్య. ఈ సమస్య మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. వాస్తవానికి పురుషుల శరీరంతో పోలిస్తే స్త్రీల శరీరంలో ఉండే బ్యాక్టీరియా యూరినరీ ట్రాక్ ద్వారా సులభంగా మూత్రాశయంలోకి చేరుతుంది. దీని వల్ల స్త్రీలలో అధిక మూత్రవిసర్జన, మంట, దురద, నొప్పి, జ్వరం మొదలైన లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి.ఈ పరిస్థితిలో, తక్షణ వైద్యుడి చికిత్స అవసరం.సెక్స్ సమయంలో మాట్లాడాలనుకుంటున్నారా? అయితే, సెక్స్ సమయంలో మీ భర్త లేదా ప్రియుడికి చెప్పవలసిన కొన్ని విషయాలుసెక్స్ సమయంలో మాట్లాడాలనుకుంటున్నారా? అయితే, సెక్స్ సమయంలో మీ భర్త లేదా ప్రియుడికి చెప్పవలసిన కొన్ని విషయాలుగర్భాధారణ సమయంలో స్ట్రోక్ రావడం:మహిళల్లో మరో ప్రమాధకరమైన ఆరోగ్య సమస్య స్ట్రోక్. గర్భధారణ సమయంలో స్ట్రోక్ రావడం అనేది ఒక సాధారణ ఆరోగ్య సమస్య. గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు మరియు శరీరంలో రక్తం గడ్డకట్టడం వల్ల స్టోక్ రావడం జరుగుతుంది. ఇది గర్భధారణతో పాటు, సాధారణ మహిళలను కూడా ప్రభావితం చేస్తుంది. నిజానికి మన శరీరంలో ఉండే రక్త నాళాల్లో సిరల్లో రక్తం సక్రమంగా ప్రవహించనప్పుడు లేదా మెదడుకు రక్త ప్రసరణలో అవరోధం ఏర్పడినప్పుడు స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గర్భధారణ సమయంలో అధిక రక్తం గడ్డకట్టే సమస్య చాలా ఎక్కువగా ఉంటుంది.బోలు ఎముకల వ్యాధి(బోన్ డెన్సిటి):మహిళల్లో మోనోపాజ్ దశలో ఇబ్బంది పెట్టే మరో ప్రమాధకరమైన వ్యాధి బోన్ డెన్సిటి. దీన్నేబోలు ఎముకల వ్యాధి అంటారు. బోలు ఎముకల వ్యాధి అనేది మీ ఎముకలను బలహీనపరుస్తుంది. ఇది ఎముకలు పెళుసుగా మారి, పగుళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతుంది. ఋతుక్రమం ఆగిపోయిన స్త్రీలకు బోలు ఎముకల వ్యాధికి సంబంధించిన పగుళ్లు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దీని కోసం, స్త్రీలు రెగ్యులర్ ఆహారంలో కాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా చేర్చుకోవాలి మరియు బరువు నియంత్రణలో ఉంచుకోవాలి. ధూమపానం మరియు అధిక మద్యపానం మానుకోవాలి.



# మీ తలలో మొటిమలు ఉన్నాయా?మొటిమలు దురుదపెడుతున్నాయా? వాటికి కారణాలు, నివారణ ఇక్కడ తెలుసుకోండి!

మొటిమలు అందాన్ని పాడుచేస్తాయి. సాధారణంగా ముఖ చర్మంలో మాత్రమే చూస్తుంటాము. కానీ కొందరికి తలలో కూడా మొటిమలు ఇబ్బంది పెడతాయి. అందుకు కారణం అడ్డుపడే హెయిర్ ఫోలికల్స్ నెత్తిమీద మొటిమలను (స్కాల్ప్ మొటిమలు) కలిగిస్తాయి. మీ జుట్టు కుదుళ్లు మీ చర్మం నుండి మీ జుట్టు పెరిగే కాలువలు. షాంపూ, హెయిర్ జెల్ లేదా హెయిర్‌స్ప్రే వంటి హెయిర్ ప్రొడక్ట్‌ల నిర్మాణం కారణంగా అవి అడ్డుపడవచ్చు. ఇంకా స్కాల్ప్ మొటిమలకు ప్రధాన కారణం పేలవమైన జుట్టు సంరక్షణ. ఇవే కాకుండా, తలలో మొటిమలు కనిపించడానికి మరికొన్ని కారణాలు కూడా ఉన్నాయి. ఒక్కోసారి ఒకటి రెండు మొటిమలు మాత్రమే వచ్చి వాటి నుంచి వచ్చే చీము ఇతర ప్రాంతాలకు వ్యాపించి మరిన్ని మొటిమలకు దారి తీస్తుంది. ఇతర చోట్ల కనిపించే మొటిమల్లాగా, వెంట్రుకల కుదుళ్ల మరియు స్కాల్ప్ సెబమ్ అనే జిడ్డుతో నడపబడినప్పుడు మొటిమలు ఎక్కువగా కనిపిస్తాయి. సెబమ్ అనేది స్కిన్ ఆయిల్, ఇది తలపై చర్మంలో తేమను నిర్వహించడానికి సహాయపడుతుంది. అలాగే హెయిర్ ఫోలికల్స్ యొక్క రంధ్రాల లోపల బ్యాక్టీరియా మరియు ఫంగస్ దాడి చేస్తుంది, కణితులుగా మారుతుంది మరియు అలెర్జీ ప్రతిచర్యకు కారణమవుతుంది.దాంతో మొటిమలు ఏర్పడుతాయి.. స్కాల్ప్ మొటిమలకు కారణమయ్యే కొన్ని ముఖ్యమైన బ్యాక్టీరియా: × ఫంగల్ ఇన్ఫెక్షన్ × స్టెఫిలోకాకస్ ఎపిడెర్మిడిస్ × స్టాపైలాకోకస్ × డెమోడెక్స్ ఫోలిక్యులోరమ్ ప్రతి 15 రోజులకోసారి ఎందుకు ఫేషియల్ చేయించుకోవాలి, డెర్మటాలజిస్ట్ ఏం చెబుతారు స్కాల్ప్ మొటిమలకు టాప్ 5 కారణాలు: తలను సరిగా శుభ్రపరుచుకోకపోవడం: వివిధ రకాల జుట్టు సంబంధిత సమస్యలకు దుమ్ము మరియు ధూళి ప్రాథమిక మూల కారణం. ఇది మొటిమలకు ప్రధాన కారణం.నెత్తి మీద చర్మం మురికిగా మరియు జిడ్డుగా ఉన్నప్పుడు, బ్యాక్టీరియా చేరి అవి మొటిమలను ఏర్పరుస్తాయి. సూక్ష్మక్రిములు మరియు బ్యాక్టీరియా మీ తలపై స్థిరపడకుండా నివారించడనికి, మీరు మీ జుట్టును క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవాలి మరియు తలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలి. తలలో జిడ్డు ఎక్కువగా ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఒత్తైన జుట్టు కావాలా? అయితే ఈ పువ్వును నూనె ఉడికించి రోజూ వాడండి... హార్మోన్ల అసమతుల్యత హార్మోన్ల అసమతుల్యత కేవలం స్త్రీలలో కాదు, పురుషుల్లో కూడా ఉంటుంది. హార్మోన్ల అసమతుల్యత శరీర ఆరోగ్యంలో వివిధ



అవాంఛనీయ మార్పులకు కారణమవుతుంది. అందులో మొటిమలు కూడా అవాంఛిత మార్పులలో ఒకటి కావచ్చు. హార్మోన్ల అసమతుల్యత కూడా ముఖంపై మొటిమలను కలిగిస్తుంది. ఈ పరిస్థితిని నివారించడానికి డెర్మటాలజిస్ట్‌ను సంప్రదించడం మంచి పరిష్కారం. జుట్టు ఎక్కువగా రాలుతుందా? అయితే కరివేపాకును ఇలా వాడితే మీ జుట్టు ఒత్తుగా, కాంతివంతంగా పెరుగుతుంది పిసిఓఎస్ పిసిఓఎస్ అని పిలవబడే నీటి తిత్తులు స్త్రీల శరీరంలో హార్మోన్ల హెచ్చుతగ్గుల కారణంగా గర్భాశయంలో కనిపిస్తాయి. ఇది ఆండ్రోజెన్ స్థాయిలలో పెరుగుదలకు కారణమవుతుంది, ఇది సెబమ్ ఉత్పత్తి మరియు చమురు స్రావాన్ని పెంచుతుంది. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా గర్భనిరోధక మాత్రలు ఉపయోగించడం వల్ల తలపై మొటిమలు ఏర్పడతాయి. ఎందుకంటే ఈ మాత్రలు ఆండ్రోజెనిక్ స్వభావం కలిగి ఉంటాయి. ఫోలిక్యులిటిస్ ఫోలిక్యులిటిస్ అనేది పింపుల్స్ లా కనిపించే చర్మ సమస్య, కానీ మొటిమలు దురదను కలిగిసాయి మరియు ఇవి చూడటానికి చిన్న మచ్చలతో గుత్తులుగా కనిపిస్తుంది. ఈ పరిస్థితి ఫంగల్ మరియు బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల వల్ల వస్తుంది. షాంపూతో పాటు, జుట్టును ఎక్స్‌ఫోలియేట్ చేయడం వల్ల స్కాల్ప్‌పై బ్యాక్టీరియా స్థిరపడకుండా చేస్తుంది. మురికిగా ఉండే తల తలను ఎప్పుడూ క్లీన్ గా ఉంచుకోవాలి. తలపై దుమ్ము, ధూళి పడకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటుండాలి. తలపై ఉండే మురికి మొటిమలు మరియు దురదను ప్రోత్సహిస్తుంది. కాబట్టి జుట్టును మంచి షాంపు లేదా కుంకుడుకాయ పెట్టి సరిగ్గా కడుక్కోవడం వల్ల మురికి చేరకుండా నివారించవచ్చని చర్మవ్యాధి నిపుణులు అంటున్నారు. అలాగే, డ్రై షాంపూలను ఉపయోగించడం మానేయడం మంచిది,




# 51లో కూడా చెక్కు చెదరని అందం..



కొంతమంది హీరోయిన్లు ఎంత ఏజ్ పెరిగినా కూడా ఇంకా పాతికేళ్లు కూడా నిండని అమ్మాయిలాగే కనిపిస్తారు. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే హీరోయిన్ అచ్చం అలాగే కనిపిస్తోంది. అందమే అసూయ పడేంత అందంగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఏజ్ 51.. కానీ చూస్తే మాత్రం పాతికేళ్ల అమ్మాయిలాగే కనిపిస్తోంది. మరి ఇంతకీ ఆ ముద్దుగుమ్మ ఎవరో కాదు.. బాలీవుడ్ నటి ఊర్మిళ మతోంఢ్కర్.. 90'బ లో ఇండియన్ సినీ హిస్టరీని ఒక ఊపు ఊపిన ఊర్మిళ మతోంఢ్కర్ తాజాగా ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా ఇచ్చిన దీపావళి పార్టీలో మెరిసింది. ఈ పార్టీలో ఎంతో మంది సీనియర్ హీరోయిన్లు,ఇప్పటి జనరేషన్ హీరోయిన్లు పాల్గొన్నారు. కానీ వారందరిలో ఊర్మిళ మతోంఢ్కర్ తన డ్రెస్సింగ్ స్టైల్ తో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది..అంతేకాదు తాజాగా ఆ ఫోటోలను ఊర్మిళ తన సోషల్ మీడియా ఖాతాలో కూడా షేర్ చేసి ప్రస్తుతం ఊర్మిళ మతోంఢ్కర్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన ఫోటోలు చూసిన ఆమె అభిమానులు హాట్ గా ఉన్నారంటూ ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. అంతేకాదు ఇంత ఏజ్ వచ్చినా ఇంకా ఇంత అందాన్ని ఎలా మెయింటైన్ చేస్తున్నారు అంటూ ఆశ్చర్యపోతున్నారు. ఎద అందాలు హైలైట్ అయ్యేలా ఫుల్ వర్క్ తో ఉన్న టాప్ తో ఊర్మిళ అందం మరింత రెట్టింపు అయింది. ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా ఇచ్చిన పార్టీలో చాలామంది సీనియర్ కథానాయికలు, యువ కథానాయికలు అందరూ వెరైటీ వెరైటీ డ్రెస్సింగ్ స్టైల్స్ తో ఎంట్రీ ఇచ్చారు. అంతమంది హీరోయిన్లు ఒకే దగ్గర కనిపించడంతో దీపావళి పండగ రాకముందే దీపావళి వైబ్ వచ్చిందని ఆ ఫొటోస్ చూసిన చాలామంది కామెంట్లు పెడుతున్నారు. ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా ప్రతి ఏడాది ఇలాగే దీపావళికి ముందు తన ఇంట్లో చాలామంది సెలబ్రిటీలకు పార్టీ ఇస్తూ ఉంటారు. అలా ఈ ఏడాది కూడా దీపావళి కి వారం ముందే సెలబ్రిటీలందరికీ పెద్ద పార్టీ ఇచ్చారు. ఈ పార్టీలో ముకేశ్ అంబానీ భార్య నీతా అంబానీ, ఆమె కోడలు రాధికా మర్చంట్ తో పాటు సీనియర్ హీరోయిన్స్ రేఖ,ప్రీతి జింటా, హేమమాలిని, ఊర్మిళ మతోంఢ్కర్,కాజోల్, కరీనాకపూర్, సోనాక్షి సిన్హా, వాణి కపూర్ లతోపాటు జెనీలియా,అదితి రావు హైదరి, కృతి సనన్, అనన్య పాండే,మలైకా అరోరా, ఖుషి కపూర్,సారా అలీ ఖాన్, సుహానా ఖాన్ లు మెరిసారు. ప్రస్తుతం ఈ పార్టీకి సంబంధించిన వీడియోలు , ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే అంత మంది తారల మధ్య సీనియర్ నటి ఊర్మిళ మతోంఢ్కర్ చాలా స్పెషల్ గా నిలిచింది.. ఊర్మిళను అలా చూసిన ప్రతి ఒక్కరు కచ్చితంగా ఫిదా అయిపోతారు..




# సింపుల్ స్టెప్స్ తో స్టేజ్ పై అదరగొట్టేసిన మమిత బైజు..



ప్రతి ఏడాది ఇండస్ట్రీకి ఎవరో ఒకరు కొత్త సెలబ్రిటీ ఎంట్రీ ఇస్తూ ఉంటారు. అలా ఎంట్రీ ఇచ్చిన వారిలో కొంతమంది తమ నటనతో ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకుంటే.. మరి కొంతమంది ఫెయిలవుతూ ఉంటారు. అయితే అలా ఫేమస్ అయిన వారిలో ఇప్పుడు మనం చెప్పుకోపోయే హీరోయిన్ కూడా ఒకరు. ఈ ముద్దుగుమ్మ ఈ సినిమా చేయకముందు దాదాపు 8,9 సినిమాల్లో నటించింది. కానీ ఆ సినిమాలన్నింటికి రాని గుర్తింపు ఈ ఒక్క సినిమా తెచ్చి పెట్టింది. అదే ప్రేమలు మూవీ.. గత ఏడాది మలయాళంలో వచ్చిన ప్రేమలు మూవీని తెలుగులో కూడా రాజమౌళి తనయుడు కార్తికేయ రిలీజ్ చేశారు. అలా ఈ మూవీ టాలీవుడ్ లో ఎంతోమంది యూత్ ని ఆకట్టుకుంది. అలా ప్రేమలు సినిమాతో ఇందులో నటించిన హీరోయిన్ మమిత బైజుకి ఎక్కడ లేని క్రేజ్ వచ్చింది. ఈ సినిమాలో మమిత బైజు యాక్టింగ్ కి ఫిదా అయినా చాలామంది దర్శక నిర్మాతలు ఆమెకు తమ సినిమాల్లో ఆఫర్స్ ఇచ్చారు.అలా కోలీవుడ్ లో సూర్య, విజయ్, ధనుష్ వంటి దిగ్గజ హీరోలతో పాటు యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ తో కూడా నటించే ఛాన్స్ కొట్టేసింది. అలాంటి ఈ బ్యూటీ ప్రదీప్ రంగనాథన్ తో కలిసి నటించిన డ్యూడ్ మూవీ మరో రెండు రోజుల్లో విడుదల కాబోతోంది. తాజాగా ఈ సినిమాకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ని చిత్ర యూనిట్ గ్రాండ్ గా నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్లో స్టేజ్ పై మమిత బైజు చేసిన డ్యాన్స్ కి చాలామంది ఫిదా అవుతున్నారు. స్టేజ్ మీద సాంగ్ రావడంతోనే మమిత బైజు స్టెప్పులతో ఇరగదీసింది. ప్రస్తుతం మమితా బైజు చేసిన ఈ డ్యాన్స్ కి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవ్వడంతో యాక్టింగ్ తోనే కాదు డాన్స్ తో కూడా ఇరగదీసింది అంటూ ఆమె డాన్స్ కు సంబంధించి చాలా మంది జనాలు కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి మమిత బైజు చీర కట్టులో ఎంట్రీ ఇచ్చి అందరి మనసులు దోచుకుంది. అలా చీరలో మమితా బైజు డాన్స్ చేస్తూ ఉంటే ప్రతి ఒక్కరు అలా చూస్తూ ఉండిపోయారని చెప్పవచ్చు. మమిత బైజు నటించిన డ్యూడ్ మూవీ విషయానికి వస్తే.. ప్రదీప్ రంగనాథన్ హీరోగా మమిత బైజు హీరోయిన్ గా తెరకెక్కిన డ్యూడ్ మూవీ అక్టోబర్ 17న విడుదల కాబోతోంది. కీర్తిశ్వరన్ దర్శకత్వం వహించిన డ్యూడ్ మూవీని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు.అందుకే ఈ సినిమాని తెలుగులో కూడా పెద్ద ఎత్తున ప్రమోట్ చేస్తూ ప్రేక్షకుల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు.


# చీరకట్టులో మరింత అందంగా మారిన రాశిఖన్నా!

ప్రస్తుత కాలంలో హీరోయిన్లు ఒకవైపు ఫాలోవర్స్ ను పెంచుకుంటూనే.. మరొకవైపు తమ సినిమాలను ప్రమోట్ చేయడానికి సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటున్నారు. ఈ క్రమంలోనే చాలామంది హీరోయిన్స్ ఇలా తమ గ్లామర్ తో ఆకట్టుకుంటూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. పైగా సినిమాలకు సంబంధించిన పలు విషయాలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తన మూవీ ప్రమోషన్స్ లో భాగంగా గ్లామర్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది ప్రముఖ హీరోయిన్ రాశీ ఖన్నా. తన అందంతో.. అమాయకత్వంతో.. అంతకుమించి ఆకట్టుకునే నవ్వుతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టిలతో కలిసి 'తెలుసు కదా' అనే సినిమా చేస్తోంది. అక్టోబర్ 17వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది ఈ సినిమా. ఈ నేపథ్యంలోనే ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో.. ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటుంది. అందులో భాగంగానే ప్రమోషనల్ ఇంటర్వ్యూలలో తన వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలను పంచుకుంటున్న ఈమె..ఇటు సోషల్ మీడియా ద్వారా గ్లామర్ డోస్ పెంచేసి అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. తాజాగా తెలుసు కదా సినిమా ప్రమోషన్స్ లో భాగంగా చీర కట్టులో దర్శనమిచ్చింది రాశి ఖన్నా.. క్రీమ్ కలర్ ప్రింటెడ్ చీర కట్టుకున్న ఈమె.. ఆ చీర పై ఆరెంజ్ రెడ్ కలర్ మిక్స్ కాంబినేషన్ లో ఫ్లవర్స్ తో చాలా అందంగా డిజైన్ చేశారు. దీనికి కాంబినేషన్లో బ్లౌజ్ ధరించిన ఈమె.. స్లీవ్ లెస్ అందాలతో అభిమానులను ఉక్కిరి బిక్కిరి చేసింది. తాజాగా రాశి ఖన్నా షేర్ చేసిన ఈ సింపుల్ లుక్ ఫొటోస్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. రాశి ఖన్నా సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తెలుసు కదా సినిమాలో నటిస్తున్న ఈమె.. మరొకవైపు ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కీలకపాత్ర పోషిస్తోంది. ఇందులో పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తుండగా.. శ్రీ లీల హీరోయిన్గా నటిస్తోంది. అంతేకాదు హరీష్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో రాశిఖన్నా కోసం ఒక ప్రత్యేకమైన పాత్రను డిజైన్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రంతోపాటు బాలీవుడ్ లో 120 బహదూర్ అనే సినిమాతో పాటు మరో మూడు చిత్రాలకు అక్కడే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. రాశిఖన్నా కెరియర్ విషయానికొస్తే మద్రాస్ కేఫ్ సినిమా ద్వారా సహాయక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. తెలుగులో 2014లో వచ్చిన ఊహాలు గుసగుసలాడే సినిమాతో పరిచయమైంది. మొదటి సినిమాతోనే ఉత్తమ మహిళా అరంగేట్రం విభాగంలో సైమా అవార్డును కూడా దక్కించుకుంది. ఆ తర్వాత బెంగాల్ టైగర్, సుప్రీం, జై లవకుశ, తొలిప్రేమ, వెంకీ మామ, ప్రతిరోజు పండగే ఇలా చెప్పుకుంటూపోతే చాలా చిత్రాలలో నటించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లో కూడా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది.



# రాధికకి అక్కడైనా కలిసి వచ్చేనా..

మెహబూబా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శెట్టి. కెరీర్ ఆరంభంలో టాలీవుడ్ నుంచి ఈమెకు వచ్చిన ఆఫర్లు నిరాశనే మిగిల్చాయి. అయినా కూడా లక్ కలిసి రావడంతో సిద్దు జొన్నలగడ్డ హీరోగా చేసిన 'డీజే టిల్లు' సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకుంది. ఆ సినిమా ఖచ్చితంగా నేహా శెట్టి కెరీర్కి టర్నింగ్ పాయింట్గా నిలుస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదని అంతా అనుకున్నారు. నిజంగానే ఆ పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది, కానీ ఆ సినిమా తర్వాత నేహా కి పెద్దగా ఆఫర్లు రాలేదు, వచ్చిన ఒకటి రెండు సినిమాలు సైతం బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపించలేదు. పెద్ద హీరోల నుంచి ఈమెకు పిలుపు రాలేదు. దాంతో నేహా శెట్టి కెరీర్ టాలీవుడ్లో ముగిసినంత పనైంది. అలాంటి సమయంలో ఓజీలో ఐటెం సాంగ్ చేసే అవకాశం దక్కింది. అయితే ఆ పాట తీసేసి, మళ్లీ పెట్టడంతో ఉందా లేదా అన్నట్లుగానే చాలా మంది ఓజీలో నేహా శెట్టి గురించి మాట్లాడుకుంటున్నారు. టిల్లు స్క్వేర్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాల్లో... గత ఏడాది టిల్లు స్క్వేర్ సినిమాలో గెస్ట్ అప్పియరెన్స్ ఇవ్వడంతో పాటు, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో ఫుల్ హీరోయిన్ రోల్లో కనిపించింది. ఆ రెండు సినిమాలు సైతం నేహా శెట్టికి ఆఫర్లు తెచ్చి పెట్టలేదు. ఇప్పటికీ అభిమానులతో రాధిక అంటూ ప్రేమగా పిలిపించుకుంటున్న నేహా శెట్టి తెలుగు సినిమాల్లో ఆఫర్లు దక్కించుకోవడంలో విఫలం అవుతుంది. ఆఫర్ల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న ముద్దుగుమ్మకు చాలా పెద్ద ఛాన్స్ డ్యూడ్ రూపంలో దక్కింది. తమిళ యంగ్ అండ్



ట్యాలెంటెడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ డ్యూట్ సినిమాలో హీరోయిన్గా నేహా శెట్టి నటించడంతో కెరీర్ పై మళ్లీ ఆశలు మొదలు అయ్యాయి. డ్యూడ్ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ప్రదీప్ ప్రతి సినిమా మినిమం ఉంటుంది, ఆయనతో నటించిన హీరోయిన్స్కి కూడా మంచి గుర్తింపు, స్టార్డం దక్కిన సందర్భాలు ఉన్నాయి కనుక నేహా శెట్టి టైం మారినట్లుగా అనిపిస్తోందని అభిమానులు అంటున్నారు. డిజే టిల్లు రాధికగా నేహా శెట్టి.. ఈ వారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న డ్యూడ్ సినిమా ప్రమోషన్లో నేహా శెట్టి ప్రముఖంగా కనిపిస్తోంది. ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్గా మమితబైజు ఉన్నప్పటికీ ఖచ్చితంగా నేహా శెట్టి పాత్రకు ప్రాధాన్యత ఉండే ఉంటుంది అనే అభిప్రాయంను ట్రైలర్ ను చూసిన వారు వ్యక్తం చేస్తున్నారు. నేహా శెట్టికి ఈ సినిమా హిట్ అయ్యి, పాత్రకు గుర్తింపు దక్కితే కోలీవుడ్ నుంచి ఆఫర్లు రావడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. రాధిక తెలుగు ప్రేక్షకులను మెప్పించినా మేకర్స్ నుంచి ఆఫర్లు అందుకోలేక పోతుంది. అందమైన రూపం ఉన్నప్పటికీ ఆమెకు లక్ కలిసి రావడం లేదు. టాలీవుడ్లో ఆమె మళ్లీ కనిపిస్తుందా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి సమయంలో కోలీవుడ్లో ఈమెకు కాలం కలిసి వచ్చేనా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె సైతం చాలా ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రదీప్ రంగనాథన్ సినిమా డ్యూడ్లో హీరోయిన్గా నేహా శెట్టి కన్నడ మూవీతో కెరీర్ను ఆరంభించిన నేహా శెట్టి ఆ తర్వాత వరుసగా తెలుగు సినిమాలను చేసింది. ఐదు ఆరు ఏళ్లుగా కేవలం టాలీవుడ్కే పరిమితం అయిన నేహా శెట్టి ఇప్పుడు కోలీవుడ్ వైపు వెళ్లడంతో ఆమెకు కెరీర్ పరంగా కలిసి వస్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ మధ్య కన్నడ సినిమా పరిశ్రమ నుంచి ఒకటి రెండు చిన్నా చితకా ఆఫర్లు వచ్చినప్పటికీ సున్నితంగా నేహా శెట్టి తిరస్కరించిందనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై క్లారిటీ రావాల్సి ఉంది. ఇప్పుడు కోలీవుడ్ నుంచి వచ్చిన ఈ ఆఫర్ను సద్వినియోగం చేసుకుని కెరీర్లో ముందుకు వెళ్తుందా అనేది చూడాలి. డ్యూడ్ సినిమాను ఈ వారంలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. తమిళ్తో పాటు తెలుగులోనూ ఈ సినిమా విడుదల కాబోతుంది. హీరోతో పాటు ఇద్దరు హీరోయిన్స్కి తెలుగులో మంచి గుర్తింపు ఉండటం డ్యూట్ సినిమాకు కలిసి వచ్చే అశం అంటున్నారు. రాధిక పాత్రను మరిపించే విధంగా డ్యూడ్ లో నేహా శెట్టి పోషించిన ముధ పాత్ర ఉంటుందా అనేది చూడాలి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**